విలేఖరులు కావలెను

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.

(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)

పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు

ఎడిటర్ చల్లా శ్రీకాంత్



# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక

# ROYAL JOURNALISM

RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 34 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | 18 శనివారం మే 2024 | పేజీలు : 8 వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE -34 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 18 SATURDAY MAY 2024 | PAGES : 8 | Rs :2-00


## దేశంలో ఎన్నడూ చూడని నియంతృత్వ పాలన: కేజ్రీవాల్



దిల్లీ: ప్రత్యర్థి పార్టీ నేతలందరినీ జైల్లో పెట్టారని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ భాజపాపై ఆరోపణలు గుప్పిస్తూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో కొనసాగుతున్న నియంతృత్వ పాలన ఆమోదయోగ్యం కాదన్నారు. గత 75 ఏళ్లలో దేశంలో ఎన్నడూ చూడని నియంతృత్వ పాలన కొనసాగుతోందని కమలదళంపై ధ్వజమెత్తారు. అమృత్‌సర్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శుక్రవారం పాల్గొన్న ఆయన భాజపా పాలనపై మండిపడ్డారు. అమృత్‌సర్‌లో పంజాబ్ ఆప్ కార్యకర్తలు, ఎమ్మెల్యేలతో సహా పార్టీ నాయకులను ఉద్దేశించి కేజ్రీవాల్ ప్రసంగించారు. పంజాబ్‌లోని మొత్తం 13 లోక్‌సభ స్థానాల్లో ఆప్ విజయం సాధించేందుకు శాయశక్తులా కృషి చేయాలని కోరారు. ప్రత్యర్థులను ఇలా జైల్లో పెడుతుండటం గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. భారత్ పరిస్థితిని రష్యాతో పోలుస్తూ మాట్లాడారు. "రష్యాలో పుతిన్ తన ప్రత్యర్థి నాయకులందరినీ జైలుకు పంపడమో లేదా వారిని చంపడమో చేశారు.

## షర్మిల పిటిషన్.. కడప కోర్టు ఉత్తర్వులపై సుప్రీం స్టే



దిల్లీ: ఏపీ మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసుపై మాట్లాడొద్దంటూ కడప కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. హత్య కేసుపై ఎవరూ మాట్లాడకుండా ఆదేశాలు ఇవ్వాలంటూ వైఎస్సార్ జిల్లా వైకాపా అధ్యక్షుడు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన కడప కోర్టు.. హత్య కేసుపై మాట్లాడవద్దని ఏప్రిల్ 16న ఆదేశాలు ఇచ్చింది. దీనిపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేయడంతో ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై నేడు విచారణ జరిగింది. కడప కోర్టు ఉత్తర్వులు సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా.. వాక్ స్వాతంత్ర్యం, స్వేచ్ఛను హరించేలా ఉన్నాయని జస్టిస్ గవాయ్ ధర్మాసనం పేర్కొంది. ప్రతివాదుల వాదన వినకుండా ఏకపక్షంగా ఉత్తర్వులు ఇచ్చారని ఆక్షేపించింది. ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేస్తూ.. తదుపరి విచారణను వేసవి సెలవుల తర్వాత చేపడతామని సుప్రీంకోర్టు పేర్కొంది.

## స్వాతీమాలీవాల్‌పై దాడి.. కేజ్రీవాల్ మౌనం సిగ్గుచేటు: నిర్మలా సీతారామన్



దిల్లీ: ఆప్ ఎంపీ స్వాతీమాలీవాల్ పై దాడి ఘటన నేపథ్యంలో.. ఆ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ మౌనం వహించడం దిగ్భ్రాంతికి గురిచేస్తోందని కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ అన్నారు. మహిళా కమిషన్‌కు ఛైర్‌పర్సన్‌గా పనిచేసిన ఆమెకు ఈ పరిస్థితి ఎదురుకావడం సిగ్గుచేటన్నారు. "తన నివాసంలోనే పార్టీ ఎంపీపై దాడి జరిగితే.. కేజ్రీవాల్ ఒక్క మాట మాట్లాడకపోవడం షాక్‌కు గురిచేస్తోంది. తగిన చర్యలు తీసుకోలేదు. దీనిపై ఆయన క్షమాపణలు చెప్పాలి. యూపీ పర్యటనలో ఆయన వెంట నిందితుడు ఉన్నాడని నాకు తెలిసింది. ఆమెకు ఎదురైన పరిస్థితి సిగ్గుచేటు. ఫిర్యాదు చేయడానికి రోజుల సమయం పట్టిందంటే.. ఆమెపై ఒత్తిడి ఉందని అనిపిస్తోంది " అని సీతారామన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. మాలీవాల్‌పై కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ దాడికి పాల్పడిన ఘటనపై గురువారం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నిన్న దిల్లీ పోలీసు బృందం ఆమె ఇంటికి వెళ్లి వాంగ్మూలాన్ని నమోదు చేసుకుంది. తనకు ఎదురైన భయానక పరిస్థితి గురించి ఆమె వెల్లడించిన విషయాలు సంచలనం సృష్టిస్తున్నాయి. అతడు తనపై విచక్షణారహితంగా భౌతిక దాడికి పాల్పడ్డాడని, సున్నితమైన శరీర భాగాలపై పలుమార్లు కొట్టాడని ఆమె వెల్లడించారు. ఈ ఆరోపణల నేపథ్యంలో ఆప్ ఎంపీకి శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆమె ముఖంపై అంతర్గత గాయాలైనట్లు ఈ పరీక్షలో తేలిందని వైద్య వర్గాలు వెల్లడించాయి.

## ఏపీలో 'ఈ-ఆఫీస్' అప్‌గ్రేడేషన్ ప్రక్రియను వాయిదా వేసిన ఈసీ




అమరావతి : ఏపీలో ఎన్నికల వేళ చంద్రబాబుకు వరుసగా శుభవార్తలు అందుతున్నాయి. ఇప్పటికే ఎన్నికల పోలింగ్ సరళి తమకు అనుకూలంగా ఉందని భావిస్తున్న చంద్రబాబు..ఆ తర్వాత చోటు చేసుకుంటున్న పరిణామాలపై వరుసగా ఈసీ, గవర్నర్ ను ఆశ్రయిస్తున్నారు. ఇందులో ప్రతీ చోటా చంద్రబాబుకు అనుకూలంగానే నిర్ణయాలు వెలువడుతున్నాయి. ఆయన కోరుకున్న విధంగా వారి నిర్ణయాలు ఉంటుండటంతో టీడీపీ క్యాడర్ లోనూ జోష్ నెలకొంటోంది. ఇప్పటికే రాష్ట్రంలో పోలింగ్ కు ముందు సంక్షేమ పథకాల డబ్బుల విడుదలకు సిద్దమైన ప్రభుత్వాన్ని అడ్డుకోవాలని ఈసీని చంద్రబాబు కోరడం, ఆ మేరకు పోలింగ్ తర్వాతే ప్రత్యక్ష నగదు బదిలీ పథకాల మొత్తాలు విడుదల చేయాలని ఆదేశించడం తెలిసిందే. ఆ తర్వాత పోలింగ్ ముగియడంతో సంక్షేమ పథకాల డబ్బులు విడుదల చేయకుండా పాత బిల్లులు క్లియర్ చేస్తున్నారంటూ టీడీపీ గవర్నర్ ను ఆశ్రయించడంతో దానికీ అడ్డుకట్ట పడింది. ఇప్పుడు రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలకు ముందే పాలనలో కీలకమైన ఈ-ఆఫీస్ సాఫ్ట్ వేర్ అప్ గ్రేడ్ చేసేందుకు అదికారులు సిద్ధమయ్యారు. దీనిపైనా చంద్రబాబు ఈసీని ఆశ్రయించారు. నిన్న ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి లేఖ రాశారు. ఫలితాల వేళ ఈ-ఆఫీస్ అప్ గ్రేడ్ చేయడంపై తమకు అనుమానాలు ఉన్నాయన్నారు. కాబట్టి కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకూ ఈ ప్రక్రియను వాయిదా వేయించాలని కోరారు. దీనికీ ఈసీ అంగీకరించింది. చంద్రబాబు లేఖ అందుకున్న సీఈవో ముకేష్ కుమార్ మీనా ఇవాళ ఎన్ఐసీ ప్రతినిధుల్ని పిలిపించి ఈ-ఆఫీస్ సాఫ్ట్ వేర్ అప్ గ్రేడ్ చేసే ప్రక్రియను వాయిదా వేసుకోవాలని ఆదేశించారు. విపక్షాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, కాబట్టి దీన్ని వాయిదా వేయాలని కోరారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వెర్షన్ తోనే ఈ-ఆఫీస్ ను కొనసాగించాలని సూచించారు. దీంతో ఈ ఆఫీస్ అప్ గ్రేడ్ చేసే ప్రక్రియను వాయిదా వేయాలని ఎన్ఐసీ నిర్ణయించింది.

## వైసీపీ గెలిచే సీట్లపై మంత్రి బొత్సా క్లారిటీ...!



అమరావతి: ఏపీలో ఎన్నికల ఫలితాలపై ప్రధాన పార్టీలు ధీమాగా ఉన్నాయి. ముఖ్యమంత్రి జగన్ 2019 ఎన్నికల్లో సాధించిన సీట్ల కంటే ఈసారి ఎక్కువ వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. అటు టిడిపి కూటమి అధికారం తమదేనని చెబుతోంది. ముఖ్యమంత్రి జగన్ ప్రమాణ స్వీకార ముహూర్తాన్ని పార్టీ నేతలు ప్రకటించారు. ఇదే సమయంలో పార్టీ గెలిచే స్థానాలపైన సీనియర్ మంత్రి బొత్సా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

**మాదే అధికారం :** ఈసారి ఎన్నికల్లో వైసీపీ గెలిచి మరోసారి అధికారం దక్కించుకుంటుందని మంత్రి బొత్సా చెప్పుకొచ్చారు. 175 సీట్లకు దగ్గరగా గెలవబోతున్నామని వివరించారు. జూన్ 9న విశాఖలోని సీఎంగా జగన్ ప్రమాణస్వీకారం జరుగుతుందన్నారు. రాజకీయ నాయకునిగా కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం రావాలని కోరుకోవలసి ఉంటుందని... కానీ, రాష్ట్ర ప్రయోజనాల రీత్యా తమ పార్టీ సీట్లు అవసరం ఉండేలా కేంద్రంలో అధికారం రావాలని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చారు. వైసిపికి ఉత్తరాంధ్రలో 34 సీట్లు వస్తాయని బొత్సా జోస్యం చెప్పారు.

**అందుకే జరిగాయి:** ఎన్నికల కమిషన్ నియమించిన రిటైర్డ్ పోలీస్ అధికారి ఏకపక్ష నిర్ణయంపై తాము గవర్నర్ ను కలిసినట్లు బొత్స వెల్లడించారు. అధికారి మార్పులో జాగ్రత్తలు పాటించకపోవడం వలన కొన్ని ఘటనలు జరిగాయని వివరించారు. అందుకే కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామన్నారు. ఏ ప్రాంతంలో అధికారుల మార్పిడి జరిగిందో అక్కడే అల్లర్లు జరిగాయని చెప్పుకొచ్చారు. తొందరపాటు నియామకాల వలన హింసాత్మక సంఘటనలు జరిగాయని పేర్కొన్నారు. అధికారులను నియమించే సమయంలో వారి పూర్వపరాలు తెలుసుకోవాలని అభిప్రాయపడ్డారు.

**విశాఖ నుంచే పాలన :** రాజకీయ కక్షతో హింసను ప్రేరేపిస్తున్నారని బొత్స మండిపడ్డారు. హింసాత్మక ఘటనలను ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించమని స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీలు కక్షపూరిత చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనవసరంగా తమపై నిందలు వేయటం సరికాదన్నారు. హింసకాండ కు వైసిపి పూర్తి వ్యతిరేకమని చెప్పారు. రాజకీయ లబ్ధి కోసం హింసను ప్రేరేపించవద్దని సూచించారు. ఫలితాలపై టిడిపి డీలా పడిందని.. అందుకే మహానాడు వాయిదా వేసుకున్నారని బొత్సా వ్యాఖ్యానించారు. విశాఖ కేంద్రంగా జగన్ పాలన ప్రారంభిస్తున్న దశలో నగర ప్రశాంతతను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

## ఏపీలో హింసకు అసలు కారణాలివే..! కౌంటింగ్ లో తేడా వస్తే ఇక...!




అమరావతి: ఏపీలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజు మొదలైన హింసాత్మక ఘటనలు రెండు రోజుల తర్వాత కూడా కొనసాగాయి. అయితే ఈసీతో పాటు హైకోర్టు కూడా తీవ్రంగా స్పందించడంతో అధికారులు చర్యలు తీసుకోవడం ప్రారంభించారు. అయినా ఇప్పటికీ పలు చోట్ల పరిస్థితులు నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. ఇవన్నీ తిరిగి కౌంటింగ్ నాటికి పుంజుకోవడం ఖాయమన్న హెచ్చరికలు ఇప్పుడు అధికారులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. అయితే రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున చెలరేగిన హింస వెనుక అసలు కారణాల్ని అన్వేషిస్తే రెండు అంశాలు స్పష్టమవుతున్నాయి. ఇందులో ప్రధానమైనది భారీ ఎత్తున జరిగి పోలింగ్, రెండవది ఫలితాలపై వెలువడిన అంచనాలు. ఈ రెండు కారణాలే రాజకీయ పార్టీల నేతల్ని హింసకు పురికొల్పినట్లు ఈ ఘటనలపై జరుగుతున్న దర్యాప్తును గమనిస్తే అర్దమవుతోంది. ముఖ్యంగా ఈసారి గెలవడం లేదన్న ఆక్రోశంతోనే ఎక్కువగా నేతలు దాడులకు దిగినట్లు తెలుస్తోంది. ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో దేశంలో ఎక్కడా లేనంతగా ఏకంగా 81.86 శాతం పోలింగ్ నమోదైంది. గత ఎన్నికలతో పోలిస్తే 2 శాతం ఎక్కువగా జరిగిన పోలింగ్ కచ్చితంగా అధికార పార్టీని ముంచబోతోందన్న అంచనాలకు ఇది కారణమైంది. దీంతో అధికార పార్టీ వైసీపీ నేతలు పలు చోట్ల దాడులకు ప్రయత్నించారు. అదే సమయంలో పోలింగ్ సరళని గమనించిన వారు కూడా కూటమికే అధికారం దక్కేలా ఉందంటూ చేసిన విశ్లేషణలు కూడా వీరిలో ఆందోళన రేపాయి. ముఖ్యంగా పల్నాడు, రాయలసీమ ప్రాంతాల్లో గత ఎన్నికల్లో పూర్తి ఆధిపత్యం సాధించిన అధికార వైసీపీకి ఈసారి పలు చోట్ల ఎదురుగాలి వీచిందని పోలింగ్ సరళి చెబుతోంది. దీంతో పోలింగ్ రోజు మొదలైన ఈ దాడులు రెండు రోజుల పాటు కొనసాగాయి. వీటిని అదుపు చేసేందుకు అధికార పార్టీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలను పోలీసులు హౌస్ అరెస్టులు చేయాల్సి వచ్చింది. రాష్ట్రంలో ఈసారి ఎన్నికల్లో గెలుపుపై అటు అధికార పార్టీ, ఇటు విపక్షాలు పూర్తి ధీమాగా ఉన్నాయి. దీంతో కిందిస్థాయిలో నేతలు, కార్యకర్తల్లోనూ అదే ధీమా కనిపిస్తోంది. ఇందులో ఎక్కడైనా తేడా కనిపిస్తే చాలు దాడులు చేసుకునే వరకూ పరిస్థితులు వెళ్తున్నాయి.

## అతడు నా ఛాతి, కడుపుపై కాలితో తన్నాడు

### దాడి ఘటనపై స్వాతి మాలీవాల్



న్యూఢిల్లీ : ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మాలీవాల్ పై దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ దాడికి పాల్పడిన ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ఆమె నుంచి ఫిర్యాదు తీసుకున్న పోలీసులు బిభవ్‌ను నిందితుడిగా పేర్కొంటూ కేసు నమోదు చేశారు. వాంగ్మూలంలో స్వాతి సంచలన ఆరోపణలు చేసినట్లు తెలుస్తోంది. అతడు తనపై విచక్షణారహితంగా భౌతిక దాడికి పాల్పడ్డాడని, సున్నితమైన శరీర భాగాలపై పలుమార్లు కొట్టాడని ఆప్ ఎంపీ ఆరోపించినట్లు పోలీసులు ఎఫ్ఐఆర్‌లో తెలిపారు. దిల్లీ పోలీసు బృందం గురువారం మాలీవాల్ ఇంటికి వెళ్లి ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేసుకుంది. ఈ సందర్భంగా దాడి ఘటనను ఎంపీ పోలీసులకు వివరించారు. "సీఎం నివాసంలో కూర్చున్న నా వద్దకు బిభవ్ వచ్చి దాడికి దిగాడు. 7-8 సార్లు చెంపపై కొట్టాడు. ఛాతి, కడుపుపై కాలితో తన్నాడు. ఏం జరుగుతుందో అర్థం కాక నేను షాక్‌కు గురయ్యా. సాయం కోసం అరిచా. నన్ను నేను రక్షించుకునేందుకు అతడిని నా కాళ్లతో బలంగా తోసేశా. పరిగెడుతుంటే నా చొక్క పట్టుకుని వెనక్కి లాగాడు. సున్నితమైన శరీర భాగాలపై పలుమార్లు కొట్టాడు. పొత్తి కడుపులో విపరీతమైన నొప్పితో నడవలేకపోయా. ఎలాగో తన నుంచి తప్పించుకుని బయటకు వచ్చి పోలీసులకు ఫోన్ చేశా" అని స్వాతి వెల్లడించినట్లు పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

**స్వాతి ముఖంపై గాయాలు..**

దాడి ఆరోపణల నేపథ్యంలో ఆప్ ఎంపీకి శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆమె ముఖంపై అంతర్గత గాయాలైనట్లు ఈ పరీక్షలో తేలిందని వైద్య వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 13న కేజ్రీవాల్ నివాసంలోనే ఈ ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. దీన్ని ఆప్ కూడా ధ్రువీకరించి, బిభవ్‌పై చర్యలు తీసుకుంటామని తెలిపింది. దీనిపై స్వాతి గురువారం తొలిసారిగా స్పందించారు. తనకు జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని అన్నారు. ఈ విషయాన్ని రాజకీయం చేయొద్దని భాజపాకు విజ్ఞప్తి చేశారు.

**ఆప్‌లో ఇలాంటి దాడులు సాధారణమే..**

స్వాతి మాలీవాల్‌పై దాడి నేపథ్యంలో ఆప్ మాజీ నాయకురాలు షాజియా ఇల్మి సంచలన ఆరోపణలు చేశారు. గతంలో తనకూ ఇలాంటి అనుభవాలు ఎదురైనట్లు చెప్పారు. ఆ పార్టీలో కొట్టడం సర్వసాధారణమని అన్నారు. "స్వాతిపై దాడి జరిగింది. కేజ్రీవాల్ చెప్పింది చేయడమే బిభవ్ పని. ఆ వ్యక్తి దురుసు ప్రవర్తనను నేనూ సహించాల్సి వచ్చింది. అక్కడ కొట్టడం మామూలే. ప్రశాంత్ కుమార్, యోగేంద్ర యాదవ్ లాంటి వాళ్లను బౌన్సర్లలతో గెంటేశారు. ఈ సారి హద్దులు దాటారు. పీఏతో ఓ మహిళను కొట్టించడం తగినదేనా? ఇంత జరిగాక కేజ్రీవాల్ సీఎం పదవిలో కొనసాగడం సరికాదు. ఘటనకు బాధ్యత వహిస్తూ క్షమాపణలు చెప్పి పదవికి రాజీనామా చేయాలి" అని ఆమె డిమాండ్ చేశారు.

## మోదీపై కేజ్రీవాల్ వ్యాఖ్యలు అర్థం లేనివి: రాజ్‌నాథ్ సింగ్



లఖ్‌నవూ: ప్రధాని నరేంద్ర మోదీపై వ్యాఖ్యలు చేసిన దిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌పై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మండిపడ్డారు. మోదీ పదవీ విరమణ చేయనున్నారని, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను పదవి నుంచి తొలగిస్తారని కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలు అర్థం లేనివని అసహనం వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని రాజాజీపురంలో ఎన్నికల ప్రచారంలో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. భాజపా పార్టీ నిబంధనల ప్రకారం 2025లో 75 ఏళ్లు నిండిన అనంతరం ప్రధాని మోదీ రాజకీయాల నుంచి రిటైర్ అవుతారని కేజ్రీవాల్ గురువారం పునరుద్ఘాటించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా తదుపరి ప్రధాని కావడం ఖాయమని, ఆయన కోసమే మోదీ ఓట్లు అడుగుతున్నారని వ్యాఖ్యానించారు. కేంద్రంలో భాజపా తిరిగి అధికారంలోకి వస్తే రెండు నెలల్లో ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి పార్టీ తొలగిస్తుందన్నారు. ఈ వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ మాట్లాడుతూ "2024 ఎన్నికల అనంతరం మోదీ ప్రధాని పదవిలో ఉండరని కేజ్రీవాల్ అంటున్నారు. ఆయన మాటలు విని నేను ఆశ్చర్యపోయాను. ఆయన ఇప్పుడే బెయిల్‌పై బయటకు వచ్చారు. జూన్ 1 తర్వాత తిరిగి జైలుకు వెళ్లాలి. భారత ప్రధాని గురించి ఇలాంటి అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారు. 2024లోనే కాదు. 2029లోనూ మోదీ ప్రధాని కావాలని దేశం మొత్తం కోరుకుంటోంది. యూపీ సీఎంపై కూడా కేజ్రీవాల్ వ్యాఖ్యలు చేశారు. బలమైన, సమర్థవంతమైన నాయకత్వం గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం. అబద్ధాలతో రాజకీయాలు చేయలేమని నేను ఆయనకు చెప్పాలనుకుంటున్నాను"అని రాజ్‌నాథ్ తెలిపారు. భాజపా తిరిగి అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం చిక్కుల్లో పడుతుందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను రాజ్‌నాథ్ కొట్టి పడేశారు. ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఎదురైంది ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలోనే అని ఆయన పేర్కొన్నారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## మార్కెట్లో నయా ట్రెండ్.. డ్రై ప్రమోషన్

సాఫ్ట్‌వేర్, బ్యాంకింగ్, ఈ-కామర్స్ తదితర రంగాల్లో పనితీరులో ఎప్పటికప్పుడు సరికొత్త పోకడలు వాడుకలోనికి రావడం మనం చేస్తూనే ఉన్నాము. ప్రధానంగా కోవిడ్ సంక్షోభంలో సాఫ్ట్ వేర్ రంగంలో వర్క్ ఫ్రమ్ హోమ్, ఆ తర్వాత మూన్‌లైటింగ్, కాఫీ బ్యాడ్జింగ్, క్వైట్ క్విటింగ్ పేరుతో జాబ్ మార్కెట్లో కొత్త ట్రెండ్‌లు చూస్తూ వచ్చాము.దానిలో భాగంగానే ఇప్పుడు డ్రై ప్రమోషన్ అనే కొత్త ట్రెండ్ ప్రచారంలోకి వచ్చింది.ప్రభుత్వ రంగంలో నైనా ప్రైవేటు రంగంలోనైనా ఉద్యోగుల ప్రాథమిక లక్ష్యం తాను పనిచేసే సంస్థలో వేతనాలు సౌకర్యాల పెరుగుదలతో కూడిన పదోన్నతి సాధించడం. సాధారణంగా ఉద్యోగికి లభించే ప్రమోషన్ అతను పనిచేస్తున్న కాలాన్ని బట్టి అతని పనిచేస్తున్న తీరును బట్టి అతని నైపుణ్యాన్ని బట్టి పదోన్నతి కల్పించడం జరుగుతుంది.

ఈ ట్రెండ్‌కి కారణం..

ఉద్యోగులు తనకు పదోన్నతి లభించడాన్ని సంతోషంగా భావిస్తారు. కారణం తనకు హోదాతో పాటు వేతనం పెంపు ఉంటుందని. అలా కాకుండా పదోన్నతి వచ్చి, వేతనంలో స్వల్ప పెరుగుదల వచ్చినా అటువంటి పదోన్నతిని తిరస్కరిస్తూ గత ఉద్యోగ బాధ్యతలను కొనసాగించే వాళ్ళు కూడా లేకపోలేదు. ప్రస్తుతం పదోన్నతులు విషయంలో పై పరిస్థితులకు భిన్నంగా ప్రపంచ జాబ్ మార్కెట్‌లో కొత్త ధోరణులు పుట్టుకొస్తున్నాయి. వాటిలో ప్రస్తుతం చర్చల్లో కనిపిస్తున్న ట్రెండ్ 'డ్రై ప్రమోషన్' ఈ ట్రెండ్ ప్రకారం ఉద్యోగికి ప్రమోషన్ ఇవ్వడం ద్వారా కంపెనీలో హోదా పెరుగుతుంది. పని భారం పెరుగుతుంది. బాధ్యతలు విస్తరిస్తాయి. కానీ వేతనం, ప్రోత్సాహకాలు మాత్రం మారవు. అంటే ప్రమోషన్ పేరిట లభించిన అదనపు బాధ్యతలను ఏ విధమైన అదనపు ద్రవ్య ప్రయోజనాలు లేకుండా నిర్వర్తించవలసి ఉంటుంది. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో పరిశీలిస్తే.. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మాంద్యం, వేగంగా మార్పులు సంతరించుకుంటున్న సాంకేతికత, పరిశ్రమ అవసరాలు, సంక్షోభ పరిస్థితులు ఇవన్నీ కలిసి జాబ్ మార్కెట్లో ఈ నయా ట్రెండ్‌ను సృష్టించాయి.

సంక్షోభం నుండి బయటపడేందుకు..

కోవిడ్ సమయంలో సాఫ్ట్ వేర్ రంగానికి మంచి భూమ్ వచ్చింది. సాఫ్ట్‌వేర్ నిపుణులను అత్యధిక వేతనాలు ఇచ్చి అత్యధికులను నియమించుకున్నాయి కంపెనీలు. అయితే ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మాంద్యం, మధ్య ప్రాచ్యంలో అస్థిర పరిస్థితులు వంటి కారణాల వల్ల మార్కెట్‌కు అనుకూల పరిస్థితులు లేవు. దీంతో చిన్న చిన్న స్టార్టప్స్ నుంచి బడా బడా టెక్ కంపెనీల వరకు ప్రాజెక్టుల కొరత తీవ్రంగా వేధించడం మొదలయ్యింది. ఈ సంక్షోభం నుంచి బయటపడేందుకు ఉత్పాదక వ్యయంలో తగ్గింపుకు చర్యలు తీసుకుంటున్నాయి. ఈ దిశగా అన్ని కంపెనీలు ఆచితూచి అడుగులు వేస్తున్నాయి. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా పలు కంపెనీలు భారీగా ఉద్యోగులను తగ్గించుకోవడం ప్రారంభించాయి. కొత్త నియామకాలు చేపట్టడం ఆపేశాయి. లేఆఫ్స్, రిమోట్ వర్క్, కృత్రిమ మేధ వినియోగం పేరుతో పొదుపు మంత్రాన్ని జపిస్తున్నాయి. గతంలో ఆఫర్ లెటర్ ఇచ్చిన వారిని సైతం ఆఫీసులకు పిలవడం మానేసాయి. దాదాపు అన్ని కంపెనీలు జీతాల పెంపు నిలిపేశాయి.

ఉద్యోగులలో ఆందోళన..

ఈ నేపథ్యంలోనే ఉన్నత హోదాలో ఉండి అధిక జీతాలు పొందే వారిపై వేటు వేయడం ఆరంభించాయి. ఇదే సమయంలో వీరి స్థానాన్ని భర్తీ చేయడానికి జూనియర్లకు ప్రమోషన్ ఇవ్వడం మొదలు పెట్టాయి. అయితే ప్రమోషన్ పొందిన ఈ ఉద్యోగులకు మాత్రం హోదా పెంచారు తప్ప వేతనంలో కానీ, సౌకర్యాలలో కానీ ఏ విధమైన పురోగతి లేకుండా గత వేతనంతోనే అదనపు బాధ్యతలు అప్పగించడం జరిగింది. అయితే వేతన పెరుగుదల లేకుండా జూనియర్ ఉద్యోగులు దీనిని స్వీకరిస్తారా? అంటే స్వీకరించక తప్పని పరిస్థితి నేడు నెలకొంది. నేడు చాలా కంపెనీలు తమ ఉద్యోగులకు లేఆఫ్ ఇస్తున్న సంగతి నిత్యం చూస్తూనే ఉన్నాం. ఈ సమయంలో ఉన్న ఉద్యోగం ఉంటుందా.. ఉడుతుందా? అనే ఆందోళనకర స్థితిలో కంపెనీ ఉద్యోగులు తమ విధులను నిర్వహిస్తున్నారు.

కంపెనీల స్పందన ఇలా..

కంపెనీలు ప్రతిపాదించే ఈ 'డ్రై ప్రమోషన్' ట్రెండ్‌తో ఉద్యోగుల్లో ప్రమోషన్ వచ్చిందనే ఆనందం కన్నా బాధ్యతలు, పనిభారం పెరగడంతో వారిలో అశాంతి నెలకొనడం అత్యంత సహజం. అయితే కంపెనీ ప్రతిపాదనను తిరస్కరించే ధైర్యం మాత్రం ఉద్యోగులలో కనిపించడం లేదు. ఒకవేళ డ్రై ప్రమోషన్‌ను ఉద్యోగులు తిరస్కరిస్తే భవిష్యత్‌లో కంపెనీ నుండి సమస్యలు ఎదురు కావచ్చు అనే భయం కూడా వారిని వెంటాడుతోంది. దీనిని అవకాశంగా తీసుకున్న కంపెనీలు తమ ఉత్పాదక వ్యయం తగ్గించుకుని లాభాలు నిలబెట్టుకోవడానికి ఓ విన్నూత ట్రెండ్‌గా ఈ డ్రై ప్రమోషన్ ఉపయోగపడుతూ ఉంది. అయితే కార్పొరేట్ వర్గాలు మాత్రం దీనిపై భిన్నంగా స్పందిస్తున్నాయి. ఇది యాజమాన్యాలకు మాత్రమే కాదు ఉద్యోగులకు కూడా ప్రయోజనకరమే అని వాదిస్తున్నాయి. ఎందుకంటే ప్రస్తుతం వేతనంలో పెరుగుదల లేకుండా పదోన్నతి చేపడుతున్న వారికి భవిష్యత్‌లో కంపెనీ మారినప్పుడు వేతనాలు అధికంగా లభించే అవకాశాలు డ్రై ప్రమోషన్ సహకరిస్తుంది అని కంపెనీ వర్గాలు చెబుతున్నాయి.

శ్రమ దోపిడీకి నూతన మార్గాలు..

2018 లో ఈ తరహా పదోన్నతులు సంఖ్య కేవలం 8 శాతం మాత్రమే ఉండగా ప్రముఖ కాంపెన్సేషన్ కన్సల్టెన్సీ సంస్థ పర్ల్ మేయర్ ప్రస్తుతం దాదాపు 13 శాతం కంపెనీలు తమ ఉద్యోగులకు వేతన పెంపు లేని డ్రై ప్రమోషన్లు ఇవ్వడానికి సిద్ధమయ్యాయని తన నివేదికలో పేర్కొంది. మెర్సెర్ అనే మరో కన్సల్టెన్సీ సంస్థ 900 కంపెనీలపై జరిపిన సర్వేలో 2023తో పోలిస్తే 2024 లో ఎక్కువ శాతం కంపెనీలు ఉద్యోగులకు జీతం పెంచకుండా ప్రమోషన్ ఇచ్చేందుకు ఎక్కువ మొగ్గు చూపుతున్నట్టు తేలింది. ఏది ఏమైనా ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం జాబ్ మార్కెట్లో వస్తున్న ప్రతి నూతన ట్రెండ్ కూడా కంపెనీల ప్రయోజనాలను గరిష్టం చేసుకుంటూనే ఉద్యోగుల శ్రమ దోపిడీకి నూతన మార్గాలను అన్వేషిస్తున్నాయని చెప్పవచ్చు.

# ఘర్షణలకు పాల్పడితే సహించేది లేదు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) మే 17 : జిల్లాలో ఎవరైనా ఘర్షణలకు పాల్పడినా, అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నించినా వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. జిల్లాలో పోలింగ్ రోజున, తదనంతరం జరిగిన ఘర్షణల పై మొత్తం 284 మంది పై 36 కేసులు నమోదు చెయ్యడం జరిగిందని, వారిలో 255 మందిని అరెస్ట్ చేసి 41(A)సీఆర్పీసీ నోటీసు జారీ చెయ్యడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండి శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నమైన వివిధ ఘటనల పై 24 మంది పై 13 కేసులు నమోదు చెయ్యడం జరిగిందన్నారు. 24 మందిని అరెస్ట్ చెయ్యడం జరిగిందని, వారిలో 22 మందికి 41(A)సీఆర్పీసీ నోటీసు జారీ చేసి, ఇద్దరిని రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన ఘటనలపై మరో 21 కేసులు నమోదు చేసి 42 మందిని అరెస్ట్ చేసి 41(A)సీఆర్పీసీ నోటీసు జారీచేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సమస్యాత్మక గ్రామాలలో, ప్రాంతాలలో పోలీస్ పికెట్ లను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఆ ప్రాంతాలలో పోలీస్ అధికారులు పెట్రోలింగ్ నిర్వహిస్తూ, అవాంఛనీయ ఘటనలకు, ఘర్షణలకు పాల్పడితే తీసుకునే చట్టపరమైన చర్యలు గురించి, తదనంతర పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. జిల్లాలో పోలింగ్ రోజున, తదనంతరం రోజున ఘర్షణలకు పాల్పడిన వారి పై కేసులు నమోదు చెయ్యడం జరిగిందని, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికి 255 మందిని అరెస్ట్ చెయ్యడం జరిగిందన్నారు. ఘర్షణలకు పాల్పడిన వారికి సంబంధిత పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు, అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా సంయమనంతో వ్యవహరించాలని సూచించడం జరిగిందన్నారు. ఘర్షణలకు పాల్పడడానికి అవకాశం ఉన్న వారిపై, చెడునడత కలిగిన వ్యక్తుల పై, రౌడీ షీటర్స్ పై నిఘావుంచామన్నారు. జిల్లాలో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన, ఘర్షణలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

# భార్య మందలించిందని భర్త ఆత్మహత్య



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) మే 17 : తాగుడు కు బానిసైన భర్త ను భార్య మంద లించడంతో భర్త ఇంటినుడి పారిపోయి విష పూరిత ద్రవం తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. ప్రాథమిక వివరాలమేరకు రామసముద్రం మండలం ఎం.గొల్లపల్లె కు చెందిన మధు 26 రామసముద్రం లో బంగారు నగలకు మెరుగులు దిద్దే పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇతనికి తాగుడు అలవాటు ఉంది.ఈనేపథ్యంలో గత 14 వ తేదీ మధు మద్యం తాగి ఇంటికి వచ్చాడు.తాగుడు మానలేని భర్తను భార్య మంద లించింది.దీనితో మనస్తాపం చెందిన మధు 15 వ తేదీ ఇంటినుండి వచ్చి తిరిగి ఇంటికి వెళ్ళలేదు. భర్త ఇంటికి రాకపోవడంతో భయాందోళన చెందిన శ్వేత. తన భర్త కనిపించడం లేదని 16 వ తేదీన స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈనేపథ్యంలో రామసముద్రం నుండి గుకుంటకు వెళ్లే దారిలో పొలాలలోని ఒక నిర్మానుష్యంగా ఉన్న స్థలంలో శుక్రవారం మధు మృతదేహం లభ్యం అయింది..మృతదేహం ప్రక్కన మద్యం బాటిళ్లు ఉండడంతో మద్యం తో పాటు విషం తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది.ఇదిలాఉండగా మధు ఆర్థిక ఇబ్బందుల వల్లే ఆత్మహత్య కు పాల్పడి ఉంటాడని గ్రామస్తులు అంటున్నారు. పోలీసుల దర్యాప్తు లో వాస్తవాలు బయటపడనున్నాయి.కాగా మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# ఈ నెల 19న అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే

రాయల్ జర్నలిజం ( రాయచోటి ) మే 17: ఎయిడ్స్ వ్యాధితో తమ జీవితాలను కోల్పోయిన వారి జ్ఞాపకార్థం ఈ నెల 19న అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే నిర్వహించబడుతుందని జిల్లా కుష్ట ఎయిడ్స్ మరియు టిబి అధికారి డాక్టర్ శైలజ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరము డిసెంబర్ 1న అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం జరుపుకోవడంతో పాటు ప్రతి సంవత్సరము మే నెల మూడవ ఆదివారాన్ని అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే గా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. హెచ్ఐవి లేదా ఎయిడ్స్ వ్యాధితో ఎంతోమంది ప్రాణాలు మరియు జీవితాలను కోల్పోయారని, వారి జ్ఞాపకార్థం కోసం, హెచ్ఐవి తో జీవిస్తున్న ప్రజలకు సహాయం చేయడానికి తమ జీవితాలను అంకితం చేసిన వారి సేవలను గుర్తించడం కోసం మరియు సమాజంలో హెచ్ఐవి లేదా ఎయిడ్స్ వ్యాధి వల్ల వచ్చే కలిగే సామాజిక మరియు ఆర్థిక నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈనెల 19న రాయచోటిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి నుంచి డైట్ కళాశాల వరకు "ప్రేమ మరియు సంఘీభావం తో మనందరం గుర్తుంచుకుందాం, మనందరం నయం చేసుకుందాం" అనే థీమ్ తో ఈ కార్యక్రమం పై అవగాహన ర్యాలీ ఉంటుందని తెలిపారు.

# ఈవీఎంలు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్‌లు పరిశీలన




రాయల్ జర్నలిజం(రాయచోటి ) మే 17 : అన్నమయ్య జిల్లాకు చెందిన ఆరు అసెంబ్లీ, రాజంపేట పార్లమెంటు నియోజక వర్గాలకు సంబంధించి పోలింగు అయిన బ్యాలెట్ , కంట్రోల్ యూనిట్స్, వివి ప్యాట్స్ అత్యంత జాగ్రత్తగా భద్రపరచడం జరిగిందనీ కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ తెలియ చేశారు. స్థానిక సాయి ఇంజనీరింగ్ కాలేజ్ నందు స్ట్రాంగ్ రూమ్ లని పరిశీలించి, అక్కడ రిజిస్టర్ లో కలెక్టర్, ఎస్పి సంతకాలు చెయ్యడం జరిగింది. తదుపరి స్ట్రాంగ్ రూమ్ లో భద్రతా, కౌంటింగ్ ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి బి.క్రిష్ణారావు మాట్లాడుతూ సాయి ఇంజనీరింగ్ కాలేజ్ వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్, డి ఎస్పి , మొబైల్ టీమ్, సి ఆర్ పి ఎఫ్, ఆర్మ్డ్ రిజర్వ్ ఫోర్సెస్, రాష్ట్ర పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవడం జరిగిందనీ తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద 144 సెక్షన్ కౌంటింగ్ ముగిసే వరకు అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ఆదేశాల మేరకు జిల్లా ప్రజలందరూ ఎటువంటి ఉల్లంఘనలకు పాల్పడకుండా జిల్లా యంత్రాంగానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు.

# బాపట్లలో పర్యటించిన రాష్ట్ర గవర్నర్



రాయల్ జర్నలిజం( బాపట్ల ) మే 17 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ శుక్రవారం బాపట్ల జిల్లాలో పర్యటించారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం బాపట్ల జిల్లా విచ్చేసిన ఆయనకు జిల్లాకలెక్టర్ రంజిత్ భాష, ఎస్పీ వకుల్ జిందాల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. బాపట్లలో ఎన్నికలు జరిగిన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎటువంటి అల్లర్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని గవర్నర్ సూచించారు

# మహిళను ఉరితీసి చంపేశారు



రాయల్ జర్నలిజం( చిన్నమండెం ) మే 17 : చిన్న మండెం మండలం, గుట్టు సమీపంలోని మొటుకు అడవిలో మహిళను ఉరి తీసి చంపిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. తీవ్ర కలకలం రేపిన ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుర్రంకొండ మండలం తుమ్మలగుంది సమీపంలోని మొటుకు అడవిలో సుమారు 25 ఏళ్ల వయసున్న గుర్తుతెలియని యువతని అడవిలోనికి తీసుకెళ్లి ఉరితీసి పథకం ప్రకారం చంపి ఆత్మహత్యకు అచ్చిత్రీకరించాలని ఆరోపిస్తున్నారు. ఘటన సమాచారం అందుకున్న గుర్రంకొండ, చిన్నమండెం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునే మృతదేహాన్ని పరిశీలించారు. ఘటన జరిగిన ప్రదేశం చిన్నమండెంకు వస్తుందా లేక గుర్రంకొండ మండలానికి చెందుతుందా అన్నది ఫారెస్ట్, రెవిన్యూ అధికారులు తేల్చాల్సి ఉండడంతో కేసు దర్యాప్తులో ఉంది.

# అభాగ్యుడికి ఆర్థిక సాయం



రాయల్ జర్నలిజం( బాపట్ల ) మే 17 : కూలి పని చేసుకుంటూ గాయపడి వైద్యశాలలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కార్మికుడి కుటుంబానికి ఫ్రెండ్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ పటేల్ నగర్ ప్రాంతంలో అద్దెకి నివాసం ఉంటున్న వడ్రంగి కార్మికుడు మక్బూల్ భాష వడ్రంగి పని చేసే సమయంలో చెక్కలను మిషన్ తో కోస్తుండగా కాలుకు మిషన్ తగలడంతో గాయం అయిందన్నారు. గత కొద్ది రోజులుగా ఏటువంటి పనిచేసుకోకుండా ఉండడంతో పాటు మరో నెలరోజుల పాటు విశ్రాంతి తీసుకోవలసిన నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న బాధితుడు కుటుంబానికి తమ ఆర్గనైజేషన్ సభ్యుల సహకారంతో ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశామన్నారు. బాధితుడు కుటుంబానికి దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్, ట్రెజరర్ జోగి సువర్ణ, సభ్యులు యాసం రాజా రమేష్, కందుల శ్రీకాంత్, నరాలశెట్టి నాగరాజు, చామర్తి సుబ్బారావు, కొత్త మల్లికార్జునరావు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూంల వద్ద అప్రమత్తంగా ఉండాలి



రాయల్ జర్నలిజం( బాపట్ల ) మే 17 : ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల వద్ద నిరంతరం అప్రమత్తంగా వుంటూ విధులు నిర్వహించాలని సిబ్బందికి కలెక్టర్ పి రంజిత్ భాషా సూచించారు. శుక్రవారం బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూంల వద్ద ఏర్పాటుచేసిన రిజిష్టరులో సంతకం చేసిన కలెక్టర్, జిల్లా ఎస్ పి వకుల్ జిందాల్ తో కలిసి జిల్లా లోని అన్ని నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. కౌంటింగ్‌కు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధుల కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీ, బ్యారికేడ్ల ఏర్పాటు తదితర పనులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట అడిషనల్ ఎస్ పి విఠలేశ్వర్, డి ఆర్ ఓ సత్తిబాబు, బాపట్ల ఆర్ డి ఓ రవీందర్, రేపల్లె ఆర్ డి ఓ హెలా షారోన్ తదితరులు ఉన్నారు.

# కౌంటింగ్‌కు ముందే జీవోల క్లీనింగ్ !

అమరావతి :ఏపీ అధికారులు తొందర పడుతున్నారు. ఓ వైపు పోలింగ్ జరిగి తీర్పు ఈవీఎంలలో ఉన్న సమయంలో అనుమానాస్పద నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ ఆఫీస్ సాఫ్ట్ వేర్ అప్‌గ్రేడ్ పేరుతో మూసేస్తున్నారు.ఈ వ్యవహారం సంచలనంగా మారింది. ఇందులో కుట్ర కోణం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.జగన్ పాలన అంతా రహస్యంగా సాగింది. జగన్ ప్రభుత్వం తాను తీసుకొచ్చిన జీవోల వివరాలు వెబ్ సైట్ లో ఉంచేది కాదు. ఆ విషయంలో హైకోర్టు నుంచి ఎన్నో మొట్టికాయలు తిన్నది. 2008లో ప్రారంభం అయిన జీవోఐఆర్ వెబ్‌సైట్‌ను జగన్ అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత పూర్తిగా మూసేశారు. ప్రతీ జీవో గతంలో జీవోఐఆర్ లో ప్రభుత్వం బహిరంగంగా పెట్టేది. సామాన్యులు ఎవరైనా ఆ వెబ్ సైట్ ను చాలా ఈజీగా చూడవచ్చు.

# ఐడీఎఫ్ పొరపాటు.. సొంత సైనికులను కోల్పోయిన ఇజ్రాయెల్



న్యూఢిల్లీ : అంతర్జాతీయ సమాజం నుంచి వ్యతిరేకత వస్తున్నప్పటికీ.. గాజాలోని రఫా నగరంలో దాడులు చేస్తోన్న ఇజ్రాయెల్ కు భారీ షాక్ తగిలింది.తన ఆర్మీ చేతిలో సొంత సైనికుల్నే కోల్పోయింది. ఇజ్రాయెల్ సైన్యం ఉన్న భవనం వైపు ట్యాంకులు పొరపాటున గుండ్లు పేల్చడంతో.. ఐదుగురు మృతి చెందారు. మరికొందరు గాయపడ్డారు. బుధవారం రాత్రి ఈ ఘటన జరిగిందని ఐడీఎఫ్ ఓ ప్రకటనలో తెలిపింది. అయితే.. ఇది గాజాలోని ఉత్తరభాగంలో చోటుచేసుకుంది.హమాస్ దాడి తర్వాత గాజాపై ఇజ్రాయెల్ ప్రతిదాడి మొదలుపెట్టింది. ఏడు నెలల క్రితం మొదలైన పోరులో బెంజమిన్ నెతన్యాహూ ప్రభుత్వం ఇలా సైన్యాన్ని కోల్పోవడం ఇదే తొలిసారి. కొన్ని మీటర్ల దూరంలో ఉన్న ట్యాంకులు ఒక ఆయుధాన్ని గుర్తించడంతో కాల్పులు ప్రారంభించినట్లు ప్రాథమికంగా వెల్లడైంది. గతంలో ఐడీఎఫ్ బలగాలు ఇలాంటి పొరపాటే చేశాయి. శత్రువులుగా పొరపాటుపడి హమాస్ చెరలో బందీలుగా ఉన్నవారిలో ముగ్గురిని కాల్చి చంపాయి. "షెజైయాలో జరుగుతున్న దాడుల్లో పొరపాటున ముగ్గురు బందీలపై కాల్పులు జరిపాం. దీంతో వారు మృతి చెందారు" అని అప్పట్లో వెల్లడించింది. మొత్తం ఇజ్రాయెల్ ఇప్పటివరకు 278 మంది సైనికుల్ని కోల్పోయింది.

# రాష్ట్ర పోలీసు శాఖలో సంచలనం.. మూకుమ్మడిగా సిబ్బందిపై ఈసీ బదిలీ వేటు

అమరావతి : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన హింసాత్మక ఘటనపై ఇప్పటికే కేంద్ర ఎన్నికల కమిషన్ సీరియస్ అయింది. ఈ మేరకు సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా వెంటనే ఢిల్లీకి రావాలని సీఈసీ ఆదేశించగా వారు సీఈసీ ఎదుట హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికల తరువాత జరుగుతున్న హింసను అరికట్టడంలో పూర్తిగా విఫలయ్యరని వారిపై మండిపడింది. ఈ మొత్తం వ్యవహారంపై వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయగా వారు పోలింగ్ తరవాత జరిగిన ఘటనలపై పూర్తి నివేదిక అందజేశారు. ఈ మేరకు సీఈసీ సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా భారీగా అధికారులపై సీఈసీ సస్పెన్షన్ వేటు వేసింది.అందులో పల్నాడు కలెక్టర్ శివశంకర్ బదిలీ వేటుతో పాటు, శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. అదేవిధంగా పల్నాడు ఎస్పీ బిందుమాధవ్‌పై సస్పెన్షన్ వేటు, శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నారు. అనంతరం ఎస్పీ అమిత్ సస్పెన్షన్ వేటు,



శాఖాపరమైన చర్యలు, తిరుపతి ఎస్పీ మణికంఠపై బదిలీ వేటుతో పాటు శాఖాపరమైన చర్యలు, అదేవిధగా ఐదుగురు డీఎస్పీలు, ఐదుగురు సీఐలతో పాటు ఇద్దరు ఎస్సైలను కూడా సీఈసీ సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. అయితే, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఇంత పెద్ద ఎత్తున అధికారులు బదిలీ అవ్వడం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశం అవుతోంది.

# 4 లక్షల కోట్ల డాలర్ల భారత్!

దిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024–25)లోనే మన దేశ ఆర్థిక వ్యవస్థ 4 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ.332 లక్షల కోట్ల) స్థాయికి చేరుతుందని ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి (ఈఏసీ–పీఎమ్) సభ్యుడు సంజీవ్ సన్యాల్ అంచనా వేశారు.వచ్చే ఆర్థిక సంవత్సరం ప్రారంభంలోనే జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించగలదని పేర్కొన్నారు. ఎగుమతుల వృద్ధికి సవాళ్లు ఎదురవుతున్నా, మనదేశం 7% వృద్ధి రేటు సాధించడాన్ని ప్రస్తావించారు.

**రెండేళ్లలో జర్మనీని సైతం:** 'ప్రస్తుతం భారత్ 3.7 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ. 307 లక్షల కోట్ల) పరిమాణంతో అయిదో ఆర్థిక వ్యవస్థగా ఉంది. 4.1 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ.340 లక్షల కోట్ల)తో జపాన్ మనకంటే కాస్త ముందుంది. కాబట్టి ఈ ఏడాది, లేదంటే వచ్చే ఏడాది ప్రారంభంలో మనం ఆ దేశాన్ని అధిగమిస్తామ'ని సన్యాల్ అన్నారు. ఇక జర్మనీ 4.6 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ.382 లక్షల కోట్ల) స్థాయిలో ఉంది. ఆ దేశ ఆర్థిక వ్యవస్థ పెద్దగా వృద్ధి చెందడం లేదు కాబట్టి రెండేళ్ల అనంతరం ఆ దేశాన్నీ అధిగమిస్తామ'ని సన్యాల్ అంచనా వేశారు. 'ప్రభుత్వం ఆర్థిక వృద్ధిని 8–9 శాతానికి చేర్చేందుకు కావాల్సిన ద్రవ్య చర్యలు తీసుకోకపోవడమే మంచిది. దీర్ఘకాలంలో 7% వృద్ధే మంచిది. అదే ఉద్యోగాలను, పన్ను ఆదాయాన్ని సృష్టించగలద'ని సన్యాల్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటును 7 శాతంగా ఏడీబీ, ఫిచ్ రేటింగ్స్‌బీ 6.8 శాతంగా ఐఎమ్ఎఫ్, ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్, మోర్గాన్ స్టాన్లీ అంచనా వేశాయి.

# ఇష్టారాజ్యంగా ప్రైవేటు ఆస్తుల స్వాధీనం చెల్లదు: సుప్రీంకోర్టు



దిల్లీ: నష్టపరిహారం చెల్లించినప్పటికీ ప్రైవేటు ఆస్తుల స్వాధీనానికి సంబంధించి ప్రభుత్వాలు, ప్రభుత్వ విభాగాలు సరైన విధానాలు పాటించాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇష్టారాజ్యంగా చేపట్టే నిర్బంధ ఆస్తుల స్వాధీనం చట్టవిరుద్ధమని జస్టిస్ పి.ఎస్.నరసింహా, జస్టిస్ అరవింద్ కుమార్ ధర్మాసనం గురువారం తీర్పు వెలువరించింది. కోల్‌కతాలో పార్కు నిర్మాణం కోసమంటూ స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ఓ వ్యక్తి ఆస్తిని స్వాధీనం చేసుకుంది. బాధితుడు హైకోర్టును ఆశ్రయించగా ఆస్తి స్వాధీనం చెల్లదంటూ తీర్పు వెలువడింది. మున్సిపల్ కార్పొరేషన్ దానిని సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.'చట్టప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ నష్టపరిహారం చెల్లించినప్పటికీ సరైన పద్ధతులు పాటించలేదు. వ్యక్తుల ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించినప్పటికీ రాజ్యాంగం తగిన రక్షణ కల్పించింది. నిర్బంధ స్వాధీనాలు, హడావుడి నిర్ణయాలు, న్యాయబద్ధంగాలేని పరిహారాల కారణంగా పౌరులు నష్టపోవడానికి చట్టం అనుమతించబోదు' అని ధర్మాసనం తెలిపింది. ఆస్తి స్వాధీనం విషయాన్ని ముందుగా తెలియజేయడం, తగినంత సమయం ఇవ్వడం, అభ్యంతరాలు స్వీకరించడం, వాటిని పరిష్కరించడం, పునరావాసం కల్పించడం, ప్రజోపయోగం కోసమేనని వివరించడం వంటివన్నీ ప్రభుత్వం చేయాల్సి ఉంటుందని 32 పేజీల తీర్పులో ధర్మాసనం పేర్కొంది.

# బీఆర్ఎస్ ఉండదన్న కిషన్ రెడ్డి అభిప్రాయం సమంజసం కాదు

హైదరాబాద్ : తెలంగాణల బీఆర్ఎస్ అనే పార్టీ ఇక ఉండదు అని అంటున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అభిప్రాయం సమంజసం కాదని కాంగ్రెస్ నాయకురాలు విజయశాంతి తప్పుబట్టారు.ప్రాంతీయ భావోద్వేగాలు ప్రజా మనోభావాలను వారి ఆత్మాభిమానం వైపు నడిపిస్తూనే వస్తుండడం దక్షిణాది రాష్ట్రాల సహజ విధానం అన్నారు. ఎప్పటికీ ఇది అర్థం చేసుకోకుండా వ్యవహరించే వారికి దక్షిణాది దశాబ్దాలుగా కరుణానిధి, ఎంజీఆర్, ఎన్టీఆర్, రామకృష్ణ హెగ్డే, జయలలిత వంటి వారి నుండి ఇప్పటి బీఆర్ఎస్, వైసీపీ దాక ఇస్తున్న రాజకీయ సమాధానం విశ్లేషించుకోవాల్సిన తప్పని అవసరం ఉందన్నారు. ఎన్నడైనా.. వాస్తవం.. ఈ దక్షిణాది స్వీయ గౌరవ అస్థిత్వ సత్యం కాంగ్రెస్ అర్థం చేసుకున్నట్లు.. బీజేపీ కనీసం ఆలోచన చెయ్యాని అంశమని కిషన్ రెడ్డి ప్రకటనపై స్పందించారు. ఇదిలావుంటే.. విజయశాంతి ఎన్నికలకు ముందు బీజేపీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. తాజాగా



బీఆర్ఎస్‌కు మద్దతుగా విజయశాంతి వ్యాఖ్యానించడంపై మరలా పార్టీ మారే ఆలోచనలో ఉన్నారా లేక కేవలం ఖండన మాత్రమేనా అనే అభిప్రాయం అందరిలో వ్యక్తమవుతుంది.

# బ్రాండ్ ఒకటే.. ధర కూడా అంతే.. ఆ రెండు కార్ల మధ్య ఎందుకంత పోటీ?

మారుతీ సుజుకి కంపెనీ మొట్టమొదటి స్విఫ్ట్ కారును 2005లో దేశ మార్కెట్లోకి విడుదల చేసింది. ఇది అత్యంత ప్రజాదరణ పొందిన హ్యాచ్‌బ్యాక్‌లలో ఒకటిగా నిలిచింది.ఇప్పుడు స్విఫ్ట్ సరికొత్త వెర్షన్ 2024 విడుదలైంది. అదే కంపెనీకి చెందిన బాలెనో కూడా ధర పరంగా స్విఫ్ట్ కు చాలా దగ్గరగా ఉంది. దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న ఈ రెండు కార్లలో తేడాలు, ప్రత్యేకతలను తెలుసుకుందాం.

**సరికొత్తగా..:** మారుతీ సుజుకి స్విఫ్ట్ కారును సరికొత్త జనరేషన్ సెట్టింగ్ లతో అప్‌డేట్ చేశారు. బయట హెడ్ ల్యాంపులు, బంపర్ల నుంచి డోర్ హ్యాండిల్ల వరకూ కొత్త ప్యానెళ్లు ఆకట్టుకుంటున్నాయి. అయితే బాలెనో కారు పరిమాణంలో పెద్దదిగా ఉంటుంది. ఈ రెండు కార్లలో ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్‌లు, ఎల్ఈడీ ఫాగ్‌ల్యాంప్‌లు, ఎల్ఈడీ టైల్‌ల్యాంప్‌లు ఉన్నాయి. బాలెనో కారు 16 అంగుళాలు, స్విఫ్ట్ 15 అంగుళాల అల్లాయ్ వీల్స్‌తో వస్తున్నాయి.

**కొలతలు ఇవే..:** కొలతల విషయానికి వస్తే స్విఫ్ట్ 3,860 మిమీ పొడవు, 1,735 మిమీ వెడల్పు, 1,520 మిమీ ఎత్తు కలిగి ఉంది. మరోవైపు బాలెనో 3,990 మిమీ పొడవు, 1745 మిమీ వెడల్పు,1500 మిమీ ఎత్తు ఉంది. కొత్త స్విఫ్ట్ కంటే బాలెనో 20 మిమీ తక్కువ ఎత్తులో ఉంటుంది.

# కిమ్స్ హాస్పిటల్స్‌కు రూ.71.6 కోట్ల లాభం

హైదరాబాద్: కిమ్స్ హాస్పిటల్స్ (కృష్ణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) ఏకీకృత ఖాతాల ప్రకారం గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికానికి రూ.637.6 కోట్ల ఆదాయాన్ని, రూ.71.6 కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది.2022–23 ఇదేకాలంలో ఆదాయం రూ.580.8 కోట్లు, నికరలాభం రూ.98.7 కోట్లు ఉన్నాయి. దీంతో పోల్చితే ఈసారి ఆదాయం 10% పెరిగినా, లాభం తగ్గింది. ఆస్పత్రి పడకల వినియోగం (బెడ్ ఆక్యుపెన్సీ) 51.4 శాతంగా నమోదైంది. ఈ ఏడాది మార్చి 31 నాటికి కంపెనీ చేతిలో రూ.132 కోట్ల నగదు నిల్వ ఉంది. అవుట్ పేషెంట్ (ఓపీ), ఇన్ పేషెంట్ (ఐపీ) అడ్మిషన్లలో కొంత పెరుగుదల కనిపిస్తోంది. గత ఆర్థిక సంవత్సరం (2023–24) పూర్తి కాలానికి ఈ సంస్థ రూ.2,511 కోట్ల ఆదాయాన్ని, రూ.336 కోట్ల నికరలాభాన్ని నమోదు చేసింది.వైద్య సేవలు, ఆదాయాల పరంగా సంతృప్తికర వృద్ధి సాధించినట్లు కిమ్స్ హాస్పిటల్స్ సీఎండీ డాక్టర్ బి.భాస్కరరావు వివరించారు. కొత్తగా తమ అజమాయిషీలోకి వచ్చిన సన్‌షైన్ హాస్పిటల్స్, నాగ్‌పూర్



హాస్పిటల్స్ పనితీరు మెరుగుపడుతోందని అన్నారు. త్వరలో నాసిక్ ఆసుపత్రి అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. సంవత్సరాంతానికి థానే, బెంగళూరు ఆస్పత్రులు కార్యకలాపాలకు శ్రీకారం చుడతాయని అన్నారు. అందువల్ల 2024–25 ఆర్థిక సంవత్సరంలో మెరుగైన ఆదాయాలు నమోదు చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై.. నీతి అయోగ్ క్లారిటీ..!

అమరావతి : ఆంధ్రప్రదేశ్లో గత కొద్దిరోజులుగా తీవ్రమైన వివాదాస్పదంగా మారిన వాటిలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కూడా ఒకటి.. దీనిపైన ప్రతిపక్షాలు , అధికార పార్టీల మధ్య మాటల యుద్ధం జరిగింది.ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పైన తీవ్ర ఆరోపణలు చేస్తున్న వేళ ఈ వ్యవహారంలో ఇప్పుడు ఒక బిగ్ ట్విస్ట్ చోటు చేసుకున్నది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పైన నీతి అయోగ్ ఒక సంచలన ప్రకటనను కూడా విడుదల చేసిందట. ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పైన జరుగుతున్న దుష్ప్రచారానికి సైతం చెక్ పెట్టినట్లుగా తెలుస్తోంది.ముఖ్యంగా ఈ చట్టం వల్ల ప్రయోజనాలకు కూడా కితాబు ఇచ్చింది నీతి అయోగ్.. ఈ చట్టంతో భూమిపై రైతులకు సర్వహక్కులు కూడా ఉంటాయని నీతి అయోగ్ వెల్లడించింది.రైతులు భూములు లాక్కొనే పరిస్థితి అసలు ఎక్కడా కూడా ఉండదంటు క్లారిటీ ఇవ్వడం జరిగింది. దీంతో అటు ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్మోహన్ రెడ్డికి మరింత చేకూరిందని కూడా చెప్పవచ్చు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం అమలులోకి వస్తే భూ పరిపాలన మరింత సులువు అవుతుందంటూ కూడా వెల్లడించారు.. ముఖ్యంగా భూ యాజమాన్యం నిర్వహనే ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ముఖ్య ఉద్దేశ్యం అన్నట్లుగా నీతి అయోగ్ ప్రకటించింది.ఈ చట్టం వల్ల భూమి మరింత భద్రతగా ఉంటుందంటూ తేల్చి చెప్పింది ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పైన జరుగుతున్న దుశప్రచారానికి సైతం నీతి అయోగ్ ఒకసారి గా చెక్ పెట్టడంతో టిడిపి నేతలు బిక్కుబిక్కుమంటున్నారు. ముఖ్యంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చాలా మెరుగ్గా ఉందంటూ కూడా తెలియజేసింది.. ఆర్టిఐ ద్వారా వెంకటేష్ అనే వ్యక్తి చేసిన అప్లికేషన్ వరకు నీతి అయోగ్ ఈ సమాచారాన్ని తెలియజేసినట్లు తెలుస్తోంది. భూములపై రైతులకు సర్వహక్కులు కలిగించేలా ఉండడమే నీతి అయోగ్ వెల్లడించింది.. భూములపై రైతులకు సర్వహక్కులు కలిగించేలా ఉండడమే ఈ ల్యాండ్ టైటిలింగ్ యొక్క ముఖ్య ఉద్దేశమని నీతి అయోగ్ చాలా క్లారిటీతో చెప్పేసింది. అయితే ఏపీలో తీసుకువచ్చిన ఈ ల్యాండ్ టైటిలింగ్ ఎలా ఉంది అనే సిఫార్సు పైన ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలతో చేశారా లేదా అనేది మాత్రమే ఇంకా తెలియాల్సి ఉంది.

# రఫాపై ఇజ్రాయెల్ దాడిని ఆపించండి



ది హేగ్/జెరూసలెం: దక్షిణ గాజాలోని రఫా నగరంపై ఇజ్రాయెల్ దాడిని అడ్డుకోవాలని అంతర్జాతీయ న్యాయస్థానాన్ని (ఐసీజే) దక్షిణాఫ్రికా కోరింది.గాజాలో ఇజ్రాయెల్ నరమేధానికి పాల్పడుతోందని దక్షిణాఫ్రికా వేసిన కేసుపై గురువారం అంతర్జాతీయ న్యాయస్థానంలో విచారణ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ చర్యలు.. పాలస్తీనియన్ల అస్తిత్వానికే ముప్పుగా పరిణమించాయని దక్షిణాఫ్రికా వాదించింది. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా పనిచేస్తామని గతంలో ఇచ్చిన హామీని ఇజ్రాయెల్ తుంగలో తొక్కిందని ఆరోపించింది. మరోవైపు అంతర్జాతీయంగా తీవ్ర ఒత్తిడి వస్తున్నా రఫాపై దాడి విషయంలో టెల్ అవీవ్ వెనక్కి తగ్గడం లేదు. భారీస్థాయిలో ఆ నగరానికి సైన్యాన్ని పంపాలని నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రఫాలో పరిమిత స్థాయిలోనే ఇజ్రాయెల్ రక్షణ దళాలు (ఐడీఎఫ్) దాడులు నిర్వహిస్తున్నాయి. అయినా సుమారు ఆరు లక్షల మంది పాలస్తీనియన్లు ప్రాణభయంతో రఫాను వీడినట్లు ఐరాస సహాయక సంస్థలు పేర్కొన్నాయి. ఇప్పటివరకు ఈ నగరంలో 100 మంది హమాస్ మిలిటెంట్లను హతమార్చామని ఐడీఎఫ్ తెలిపింది. మరోవైపు వెస్ట్‌బ్యాంకులో గురువారం ముగ్గురు పాలస్తీనియన్లను ఐడీఎఫ్ హతమార్చింది.

**సొంత సైనికులపైనే కాల్పులు**

ఉత్తర గాజాలో సొంత సైనికులపైనే ఇజ్రాయెల్ ట్యాంకర్ కాల్పులు జరిపింది. ఈ ఘటనలో ఐదుగురు ఇజ్రాయెల్ సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఏడుగురు గాయపడ్డారు. ఇజ్రాయెల్ సైనికులు ఉన్న భవనంపైకి ట్యాంకర్ పొరపాటున కాల్పులు జరిపిందని ఐడీఎఫ్ వర్గాలు పేర్కొన్నాయి. ఇలా సొంత సైనికులు, ట్యాంకర్ల కాల్పుల్లో ఇజ్రాయెల్ 27 మంది సైనికులను కోల్పోయింది.

# జిల్లాలో ఎంతో నేర్చుకున్నా

విజయనగరం కోట : జిల్లాలో గత ఏడాది కాలంలో వివిధ హొదాల్లో పొందిన శిక్షణ ద్వారా ఎన్నో పరిపాలనపరమైన అంశాలను నేర్చుకున్నానని, ఈ అనుభవంతో రానున్న రోజుల్లో ప్రజలకు మంచి సేవలు అందించే ప్రయత్నం చేస్తానని జిల్లాలో శిక్షణ పూర్తిచేసుకున్న ట్రెయినీ సహాయ కలెక్టర్ బి.సహాదిత్ వెంకట త్రివినాగ్ తెలిపారు.జిల్లాలో పనిచేసిన కాలంలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణతో పాటు రైలు ప్రమాద దుర్ఘటన, ఇతర విపత్తుల సమయంలో ఏవిధంగా వ్యవహరించాలనే అంశాలను నేర్చుకున్నట్టు చెప్పారు. జిల్లాలో గత ఏడాది మే 25న శిక్షణకోసం చేరానని, నిన్నటితో శిక్షణ పూర్తయిందని తెలిపారు. జిల్లాలో చీపురుపల్లిలో ఆర్‌డిఒగా, మెంటాడలో తహశీల్దార్‌గా శిక్షణ పొందానని పేర్కొన్నారు. వివిధ హొదాల్లో, వివిధ ప్రభుత్వశాఖల్లో ఏయే విధులు నిర్వహిస్తారనే అంశాలపై అవగాహన కలిగిందన్నారు.అదేవిధంగా ప్రోటోకాల్ నిర్వహణ అంశాలపై కూడా అవగాహన ఏర్పరచుకున్నట్టు చెప్పారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటర్లను చైతన్యపరిచేందుకు చేపట్టిన స్వీప్ కార్యక్రమాల్లో భాగస్వాములయ్యానని, ఈ కార్యక్రమాల ద్వారా జిల్లాలో ప్రస్తుత ఎన్నికల్లో రెండు శాతం మేరకు ఓటింగ్ పెంచగలిగామన్నారు. ఎన్నికల సందర్భంగా తనను జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ మెంబర్‌గా నియమించారని ఎన్నికల్లో మద్యం, డబ్బు పంపిణీని నియంత్రించేందుకు పలు చోట్ల దాడులు నిర్వహించి, మద్యం నిల్వలను స్వాధీనం చేసుకునే దిశగా తమ బృందం పనిచేసిందని



తెలిపారు. నెల్లిమర్లలో వున్న మద్యం డిపో నుంచి మద్యం నిల్వలపై పర్యవేక్షణ చేశామన్నారు.జిల్లాలో శిక్షణ పొందిన కాలంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్లు మయూర్ అశోక్, కార్తీక్‌లు తనకు ఎంతగానో సహకరించి ప్రోత్సహించారని చెప్పారు. విజయనగరం జిల్లాకు రానున్న రోజుల్లో ఎంతో భవిష్యత్తు వుందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు కార్యకలాపాలు మొదలయ్యాక ఈ ప్రాంతం ఆర్థికవరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. మెటలర్జీలో బి.టెక్ పూర్తిచేసిన తనకు తన తండ్రి బి.జయకుమార్ సివిల్ సర్వీసెస్‌లో చేరేందుకు ఎంతగానో స్ఫూర్తినిచ్చారని చెప్పారు. ట్రైనీ సహాయ కలెక్టర్ వచ్చే రెండునెలల కాలంలో కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖలో శిక్షణ చేపట్టేందుకు న్యూఢిల్లీ వెళ్లనున్నారు.

# నాగబాబుకు శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి కౌంటర్



అమరావతి : ఏపీ రాజకీయాల్లో హీరో అల్లు అర్జున్ హాట్ టాపిక్‌గా మారారు. మెగా ఫ్యామిలీ , సినీ ఇండస్ట్రీ అంతా కూడా జనసేన పార్టీకి మద్దతు తెలిపితే అల్లు అర్జున్ మాత్రం వైసీపీ అభ్యర్థికి తన మద్దతు ప్రకటించారు. అల్లు అర్జున్ కూడా మొదట పవన్ కల్యాణ్ గెలవాలని కోరుకుంటున్నట్టు ఓ ట్వీట్ చేశారు. అయితే ఆయన అనూహ్యంగా నంద్యాల వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డికు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. అల్లు అర్జున్ వైసీపీ అభ్యర్థికి మద్దతుగా నిలవడంపై మెగా అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక మీదట మెగా ఫ్యామిలీకి అల్లు అర్జున్‌కు ఎటువంటి సంబంధం లేదని అభిమానులు హెచ్చరిస్తున్నారు. ఇదే సమయంలో మెగా బ్రదర్ నాగబాబు చేసిన ట్వీట్ వివాదాన్ని మరింత ముదిరేలా చేసింది. అల్లు అర్జున్ వైసీపీకి మద్దతు తెలపడంతో నాగబాబు పరోక్షంగా ఆయనపై విమర్శలు చేశారు. మనకు అండగా లేనప్పుడు మనవాడు ఎందుకవుతాడంటూ అల్లు అర్జున్‌ను ఉద్దేశించి నాగబాబు ట్వీట్ చేశారు. ఈ క్రమంలో నాగబాబు చేసిన ఈ ట్వీట్‌కు అల్లు అర్జున్ రిప్లై ఇచ్చినట్లుగా ఓ పోస్ట్ వైరల్ అవుతుంది. అల్లు రామలింగయ్య లేకపోతే నాగబాబు బాపట్ల పోస్ట్ ఆఫీస్ ముందున్న సైకిల్ షాప్ లో పంచర్లు వేసుకునేటోడు' అన్నట్లు ఉన్న పోస్ట్ ట్రెండింగ్ లోకి వచ్చింది. ఐతే ఈ పోస్ట్ బన్నీ పెట్టలేదని.. ఆయన అకౌంట్ హ్యాక్ అయిందని కొందరు అంటుంటే.. అలా కావాలనే డిజైన్ చేశారని మరికొందరు చెప్తున్నారు. మొత్తానికి ఈ పోస్ట్ రాజకీయంగా రచ్చ లేపుతుంది. ఇదిలా ఉంటే తాజాగా దీనిపై వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి స్పందించారు. ఈ ఇష్యూపై శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి మాట్లాడుతూ నాగబాబు గారు ఆ ట్వీట్ ఎవరిని ఉద్దేశించి చేశారనే విషయం స్పష్టంగా తెలియలేదు. కానీ ఒకవేళ ఆయన బన్నీని ఉద్దేశించి అలాంటి ట్వీట్ చేశారు అంటే అది ఆయన సంస్కారానికి విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలిపారు. కేవలం బన్నీ స్నేహబంధంతోనే ఇక్కడికి వచ్చారని రవి తెలిపారు. అంతేకాకుండా ఓటింగ్ రోజు కూడా నాకు పార్టీలతో సంబంధం లేదు నా స్నేహితులు ఏ రంగంలో ఉన్నా కూడా నేను వారికి సపోర్ట్ చేస్తానని చాలా క్లియర్ గా చెప్పినప్పటికీ ఈయన బన్నీని ఉద్దేశించి ఆ పోస్ట్ చేశారు అంటే ఆయన స్వభావం ఏంటో అర్థం అవుతుంది. ఒకవేళ ఆ కామెంట్స్ బన్నీని ఉద్దేశించి అయితే ఆయన సంస్కారానికి అది వదిలేస్తున్నామంటూ శిల్పా రవి ఈ సందర్భంగా చేసినటువంటి ఈ కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.

# ఏపీలో హింసపై హైకోర్టు ఆగ్రహం- సీఎస్, సీఈవో, డీజీపీకి ఆదేశాలు..!




అమరావతి : ఏపీలో ఎన్నికల పోలింగ్ తర్వాత చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా పల్నాడు, రాయలసీమ ప్రాంతాల్లో చోటు చేసుకున్న ఘటనల్లో పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సైతం గాయాలు కావడం, ఆస్తుల విధ్వంసం చోటు చేసుకోవడంతో వీటిని అరికట్టడంలో సీఎస్, డీజీపీ వైఫల్యం చెందారన్న విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈసీ కూడా ఇవాళ వీరిద్దరినీ ఢిల్లీ పిలిపించి వివరణ తీసుకుంది. మరోవైపు రాష్ట్రంలో చోటు చేసుకున్న ఎన్నికల తదనంతర హింసపై వెంటనే అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. దీనిపై వెంటనే స్పందించిన హైకోర్టు విచారణ జరిపింది. రాష్ట్రంలో ఎన్నికల హింసను అరికట్టడంలో అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. వెంటనే హింసను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సీఎస్, డీజీపీతో పాటు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనాను కూడా ఆదేశించింది. దీంతో హైకోర్టు ఆదేశాల మేరకు అధికారులు కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే పల్నాడు జిల్లాకు చెందిన సిట్టింగ్ వైసీపీ ఎమ్మెల్యేలను హౌస్ అరెస్టులు చేసిన పోలీసులు.. విపక్ష నేతలను కూడా అదుపులో తీసుకుంటున్నారు. తాడిపత్రిలో జేసీ కుటుంబాన్ని అయితే ఏకంగా హైదరాబాద్ కే తరలించేశారు. దీంతో ఇవాళ రాష్ట్రంలో ఎటువంటి హింస చోటు చేసుకోలేదు. ఇప్పటికే ఈసీ కూడా ఈ వ్యవహారంపై సీరియస్ గా ఉన్న నేపథ్యంలో అధికారులు తీవ్రంగా స్పందిస్తున్నారు.

# తెలంగాణ ఆదాయం పెంపుపై సీఎం రేవంత్ ఆదేశాలు: వాటిపైనే ఫోకస్




హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం పెంపు మార్గాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. భూముల మార్కెట్ విలువలు సవరించాలని సూచించారు. మార్కెట్ విలువను శాస్త్రీయంగా నిర్ధరించాలన్నారు. మరోవైపు, అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, పన్నుల ఎగవేత లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తేల్చి చెప్పారు. వార్షిక లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెరిగేందుకు అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సీఎం రేవంత్ సూచించారు. అవసరమైన సంస్కరణలు చేపట్టాలని ఆదేశించారు. శాఖాపరమైన లొసుగులు లేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్రానికి ప్రదానంగా ఆదాయం తెచ్చిపెట్టే వాణిజ్య పన్నులు, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, ఎక్సైజ్, మైనింగ్ విభాగాల అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు సచివాలయంలో సమావేశమయ్యారు. గత సంవత్సరం వచ్చిన ఆదాయం ఆశాజనకంగా లేదని సీఎం రేవంత్ ఈ సందర్భంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ప్రతిప నెలా ఆదాయ పెంపును సమీక్షించుకోవాలని అధికారులకు సూచించారు సీఎం రేవంత్. బడ్జెట్ లో పొందుపర్చిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఏ నెలకు ఆ నెల లక్ష్యాలను నిర్దేశించుకుని రాబడి సాధించేందుకు కృషి చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రధానంగా రాష్ట్రానికి రాబడి తెచ్చిపెట్టే జీఎస్టీ ఎగవేత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. జీఎస్టీ రాబడి పెంచేందుకు ఎంతటివారైనా ఉపేక్షించకుండా, నిక్కచ్చిగా పన్ను వసూలు చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. వాణిజ్య శాఖలో ఇంతకాలం జరిగిన పొరపాట్లు పునరావృతం కావద్దని స్పష్టం చేశారు. జీఎస్టీ రిటర్న్ పేరిట వెలుగులోకి వస్తున్న అవినీతి అక్రమాకు తావులేకుండా చూడాలని సీఎం రేవంత్ అప్రమత్తం చేశారు. అక్రమ మద్యం రవాణా, పన్ను ఎగవేత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. హైదరాబాద్ తోపాటు రాష్ట్రంలో అన్ని చోట్ల భూములు, స్థిరాస్తుల రేట్లు భారీగా పెరిగాయని, కానీ, అదే స్థాయిలో రెవెన్యూ రాబడుల్లో రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ద్వారా వచ్చే ఆదాయం పెరగలేదని ప్రస్తావించారు. చాలా చోట్ల భూముల మార్కెట్ విలువకు, వాస్తవ క్రయ విక్రయాల రేట్లకు పొంతన లేకపోవడం ప్రధాన కారణమని చర్చించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే స్టాంప్ డ్యూటీ ఎంత మేరకు ఉంది.. తగ్గించాలా? పెంచాలా? అనే అంశంపై కూడా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఇక, ఇసుక ద్వారా వచ్చే ఆదాయం పెరగాలంటే అక్రమ రవాణాను, లీకేజీలను అరికట్టాలని సీఎం రేవంత్ ఆదేశించారు.

**వర్షాలపై సీఎం సమీక్ష**

హైదరాబాద్‌తో పాటు వర్షం పడుతున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. సచివాలయం నుంచి అన్ని విభాగాల అధికారులతో సీఎం మాట్లాడారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కపిల్ సిబల్ ఎన్నిక



న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ కొత్త అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ఎన్నికయ్యారు. గురువారం సాయంత్రం వరకు జరిగిన ఎన్నికల్లో సిబల్ విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో ఆయనకు 1066 ఓట్లు వచ్చాయి. సమీప అభ్యర్థి సీనియర్ న్యాయవాది ప్రదీప్ రాయ్‌కు 689 ఓట్లు రావడంతో సిబల్ విజయం సాధించారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి సిబల్ ఎన్నిక కావడం ఇది నాలుగోసారి కావడం గమనార్హం. చివరగా 2001-02లో సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేవారు సిబల్. అంతకుముందు 1995-96, 1997-98లోనూ ఈ పదవికి ఆయన ఎన్నికయ్యారు. ఈ ఏడాది బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవి కోసం మొత్తం ఆరుగురు అభ్యర్థులు బరిలో నిలిచారు. కపిల్ సిబల్(1,066), ప్రదీప్ కుమార్ రాయ్(689) తోపాటు ఆదిష్ అగర్వాలా, ప్రియా హింగోరాణి, నీరజ్ శ్రీవాస్తవ, త్రిపురారి రే సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్ష బరిలో పోటీ పడ్డారు. అత్యధికంగా ఓట్లు రావడంతో కపిల్ సిబల్ ఎస్‌సీబీఏ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం కపిల్ సిబల్ మాట్లాడుతూ.. లాయర్లు అంటే చట్టబద్ధమైన పాలనను నిలబెట్టడం. న్యాయవాది ఉద్దేశ్యం రాజ్యాంగాన్ని పరిరక్షించడం అని వ్యాఖ్యానించారు. అందుకే, మీరు రాజకీయాల ఆధారంగా బార్‌ను విభజించినట్లయితే, వాస్తవానికి మీరు న్యాయవాదిగా మీ కర్తవ్యాన్ని నెరవేర్చలేరన్నారు. ఒక వ్యక్తిగత రాజకీయ తత్వశాస్త్రం మీకు ఉండవచ్చు, కానీ న్యాయవాదిగా మీ విధికి ఒక రాజకీయ పార్టీతో సంబంధం ఉండదన్నారు. కానీ తాము ఎప్పుడూ కోర్టులో దాని కారణాన్ని సమర్థించలేదని వ్యాఖ్యానించారు.

# స్టాక్ మార్కెట్... పెట్టుబడులు.. కాస్త అప్రమత్తంగా




అమరావతి : ఎన్నికలు.. ఇతర కారణాలతో స్టాక్ మార్కెట్లు మిశ్రమంగా స్పందిస్తున్నాయి. ఒకవైపు అంతర్జాతీయ మదుపరులు మన మార్కెట్లపై నిరాశావాద దృక్పథంతో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన తరుణం అంటూ సానుకూల మాటలు.. ఇలాంటి పరిస్థితుల్లో పెట్టుబడులు కొనసాగించాలా? వద్దా అనే సందేహం చాలామందికి వస్తోంది. సూచీలకు వస్తున్న నష్టాలు వారిని ఆందోళనలోనూ పడేస్తున్నాయి. ఇలాంటి ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో మదుపరులు పాటించాల్సిన సూత్రాలేమిటో చూద్దాం.. కొంత కాలంగా స్టాక్ మార్కెట్లు గణనీయంగా పెరిగాయి. జీవన కాల గరిష్ఠాలను తాకి వెనక్కి వచ్చాయి. రెండు మూడేళ్ల క్రితం నుంచి మదుపు చేస్తున్న వారి ఈక్విటీ పోర్ట్‌ఫోలియోల విలువ దాదాపు 25-30 శాతం వరకూ పెరిగిన సందర్భాలూ కనిపిస్తున్నాయి. ఇప్పుడు మార్కెట్లలో కొంత అనిశ్చితి నెలకొంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని, పెట్టుబడులను సర్దుబాటు చేసుకునేందుకు ఇది సరైన సమయమని నిపుణులు చెబుతున్నారు. మంచి పనితీరున్న కంపెనీలు, ఫండ్లను ఎంచుకునేందుకు ఇప్పుడు మంచి అవకాశంగా పేర్కొంటున్నారు.

**అనిశ్చితి ఉన్నా..:** మార్కెట్ కొంత గందరగోళంగా ఉందన్న మాట వాస్తవం. కానీ, పెట్టుబడులను ఉపసంహరించుకునేందుకు ఇదొక్కటే కారణం కాకూడదు. పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించుకున్నప్పుడే 10-20 శాతం దిద్దుబాటు కచ్చితంగా ఉంటుంది అని తెలుసుకోవాలి. బలమైన కారణం ఉంటేనే పెట్టుబడులను వెనక్కి తీసుకోవాలి.

**ఎంపికలో జాగ్రత్త..:** కరోనా తర్వాత మార్కెట్ ఇస్తున్న లాభాలను చూసిన చాలామంది ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లతోపాటు, నేరుగా షేర్లలోనూ మదుపు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. పెట్టుబడులను ఎంచుకునేటప్పుడు కాస్త వైవిధ్యం పాటించాల్సిన అవసరం ఉంది. ఒకే పథకంలో మొత్తం మదుపు చేయడం మంచిది కాదు. మీ పెట్టుబడుల్లో కొంత నష్టభయం ఉన్న వాటికీ, మిగిలిన మొత్తం సురక్షిత పథకాలకూ కేటాయించండి. అప్పుడే అనిశ్చితిలోనూ మీ డబ్బుకు ఇబ్బంది ఉండదు. పోర్ట్‌ఫోలియోను సిద్ధం చేసుకునేటప్పుడు లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్ షేర్లు, ఫండ్లు ఉండేలా చూసుకోవడం మంచిది.

**మార్పులకు సరైన సమయం.. :** మీ ప్రస్తుత పెట్టుబడులను ఒకసారి సమీక్షించుకోండి. సూచీల్లో వృద్ధి కారణంగా మీ ఈక్విటీ పెట్టుబడుల మొత్తం పెరిగిపోవచ్చు. ఇందులో కొంత భాగాన్ని వెనక్కి తీసుకొని, సురక్షిత పెట్టుబడుల వైపు మళ్లించవచ్చు. లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్ పథకాల్లో ఉన్న పెట్టుబడులనూ ఒకసారి పరిశీలించండి. స్మాల్, మిడ్ క్యాప్‌లలో అధికంగా ఉంటే.. వాటిని కొంత మేరకు విక్రయించి, లార్జ్ క్యాప్‌లోకి మార్చండి. మార్కెట్లో అన్ని కంపెనీల షేర్లూ ఒకే విధంగా పడిపోవు. మార్కెట్ పతనం అవుతున్నప్పుడూ కొన్ని రంగాలు, సంస్థల షేర్లు లాభాలు ఇస్తుంటాయి. ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పుడు కొన్ని మంచి కంపెనీల షేర్లూ తగ్గుతుంటాయి. వీటిలో దశల వారీగా మదుపు చేసేందుకు ప్రయత్నించాలి. సరైన సమయంలో సరైన నిర్ణయం.. మార్కెట్లో ఎప్పుడూ దీన్ని మర్చిపోవద్దు.

**దీర్ఘకాలం కోసమే..:** దీర్ఘకాలిక లక్ష్యం కోసం మదుపు చేస్తున్నప్పుడు స్వల్పకాలిక లాభాలపై దృష్టి పెట్టకూడదు. కొంతమంది లాభాలు ఇస్తున్న షేర్లను విక్రయించి, నష్టాలు వచ్చిన వాటిని కొనసాగిస్తుంటారు. ఇది సరైన వ్యూహం కాదు. మార్కెట్లో దిద్దుబాటు అంటే దీర్ఘకాలిక మదుపరులకు ఒక అవకాశం. ఇప్పుడు మొత్తం పెట్టుబడి, లాభాలను వెనక్కి తీసుకొని, మార్కెట్ తగ్గినప్పుడు మదుపు చేయాలనేదీ సరైన వ్యూహం కాదు. మార్కెట్ నుంచి ఒకసారి బయటకు వస్తే.. తిరిగి ప్రవేశించడం అంత తేలిక కాదు. విలువలు ఎప్పటికప్పుడు పెరుగుతూనే ఉంటాయి. అప్పుడు మళ్లీ పోర్ట్‌ఫోలియోను నిర్మించడం కష్టం అవుతుంది. కాబట్టి, క్రమానుగత పెట్టుబడులను కొనసాగిస్తూనే ఉండాలి. మీకు సంతృప్తి అనిపించినప్పుడు ఆ మేరకు లాభాలను స్వీకరించే ప్రయత్నం చేయొచ్చు.

**వైవిధ్యంగా..:** లక్ష్యం, పెట్టుబడి వ్యవధి ఆధారంగా పథకాలను ఎంచుకోవాలి. అప్పుడే నష్టభయమూ పరిమితంగా ఉంటుంది. పెట్టుబడి పథకాలను వృద్ధి, నాణ్యత, విలువ ఆధారంగా చూడాలి. మార్కెట్లో అందుబాటులో ఉన్న పథకాల్లో మనకు ఏది సరిపోతుంది అనేది తెలుసుకుంటే చాలు. పెట్టుబడుల్లో 15-20 శాతం వరకూ అంతర్జాతీయ ఫండ్లకూ కేటాయించాలి. కనీసం 10-15 శాతం వరకూ డెట్ పథకాలకూ మళ్లించాలి. 10 శాతం వరకూ బంగారంలోనూ మదుపు చేయాలి. ఈక్విటీ మార్కెట్‌లో దిద్దుబాటు వచ్చినప్పుడు ఈ పెట్టుబడులు కొంత ఊరటనిస్తాయి. ఈటీఎఫ్‌లు, ఫండ్ ఆఫ్ ఫండ్స్, ఇండెక్స్ ఫండ్ల ద్వారా పాసివ్ పెట్టుబడులు పెట్టేందుకూ ప్రయత్నించాలి. మార్కెట్‌ను నిరంతరం ఎన్నో వార్తలు ప్రభావితం చేస్తుంటాయి. కొన్నింటికి సానుకూలంగానూ, మరికొన్నింటికి ప్రతికూలంగానూ మార్కెట్ స్పందిస్తుంది. పెట్టుబడిదారులు ఎప్పుడూ మార్కెట్ పరిస్థితులను అర్థం చేసుకుంటూ అడుగులు వేయాలి. పెట్టుబడి మార్గాలను అర్థం చేసుకోవడం, వాటిని ఎంపిక చేసుకోవడంలో క్రమశిక్షణ చాలా ముఖ్యం.

# భారత్‌కు ఉపన్యాసాలివ్వొద్దు..: భారతీయ-అమెరికన్ చట్టసభ్యులు



వాషింగ్టన్: మానవ హక్కులపై భారత్‌కు పాఠాలు చెప్పడం ఏమాత్రం పనిచేయబోదని ఇండియన్ అమెరికన్ చట్టసభ సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో ఇరు దేశాలు సుహృద్భావ వాతావరణంలో చర్చించుకోవడం మేలని సూచించారు. ఇతర దేశాలకు హితవు చెప్పేముందు అమెరికా వ్యవస్థలోని లోపాలనూ గమనించుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 'దేశీ డిసైడ్స్' పేరిట నిర్వహించిన సదస్సులో వారు ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత్ వందల ఏళ్ల పాటు విదేశీ పాలనలో ఉంది. అలాంటి వారికి మానవ హక్కుల గురించి చెప్పడం హితబోధ చేసినట్లవుతుంది. వందల సంవత్సరాలుగా వలసవాద శక్తులు ఉపన్యాసాలు ఇస్తున్నాయని వారు (భారత్) స్పష్టంగా చెబుతున్నారు. అలాంటప్పుడు మన మాటలు ఎలాంటి ఫలితాన్ని ఇవ్వవు. ఇరు దేశాల్లోని లోపాలను గుర్తించి.. వాటిని కలిసికట్టుగా ఎలా పరిష్కరించుకోవాలి? తద్వారా ప్రజాస్వామ్యాన్ని, మానవ హక్కులను ఎలా కాపాడుకోవాలి? అనే ధోరణిలో చర్చించుకుంటే మేలు" అని కాంగ్రెస్ సభ్యుడు రో ఖన్నా అన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రికాస్వేచ్ఛ, బలమైన ప్రతిపక్షం ఉండాలని మరో భారత సంతతి చట్టసభ సభ్యుడు అమీ బేరా తెలిపారు. మరోవైపు అమెరికా వ్యవస్థలోని పరిమితులనూ లేవనెత్తాల్సిన అవసరం ఉందని మరో సభ్యురాలు ప్రమీలా జయపాల్ అభిప్రాయపడ్డారు. అప్పుడే ఇతర దేశాల్లోని లోపాల గురించీ మాట్లాడొచ్చని అన్నారు. ఈ క్రమంలో అగ్రరాజ్య ప్రయోజనాలనూ దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. అమెరికాకు భారత్ కీలక భాగస్వామి అని గుర్తుచేశారు. ప్రాంతీయ అవసరాలతో పాటు ఇతర అంశాల్లో భారత్ అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఇండియా-యూఎస్ మైత్రి మరింత బలపడాల్సిన అవసరం ఉందని మరో సభ్యుడు థానేదార్ తెలిపారు. రష్యాను విడిచిపెట్టి భారత్ పూర్తిగా అమెరికాతో బంధాన్ని బలపర్చుకోవాలని హితవు పలికారు. భారత్ ఇప్పుడు గొప్ప ఆర్థిక శక్తి అనే విషయాన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చైనాకు చెక్ పెట్టేందుకు భారత్ ఒక్కటే పరిష్కారమని అభిప్రాయపడ్డారు.

# పిఠాపురంను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా - ప్రజలకు పవన్ లేఖ !



పిఠాపురం : ఏపీ ఎన్నికల్లో అత్యధిక పోలింగ్ శాతం నమోదు కావడంపై పవన్ కల్యాణ్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో చూపించిన ప్రేమకు మనస్ఫూర్తిగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ లేఖ విడుదల చేశారు. సుస్థిర ప్రభుత్వం, సంక్షేమం , అభివృద్ధి , శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఈ ఎన్నికల్లో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యులు అయినందుకు నా అభినందనలు. అత్యధికంగా 81.86% ఓటర్లు రాజ్యాంగం కల్పించిన హక్కును వినియోగించుకోవడం చాలా ఆనందాన్ని కలిగించింది. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎన్నికల సంఘం అధికారులు, అధికార యంత్రాంగం చేపట్టిన చర్యలను ప్రత్యేకంగా అభినందించారు.

**పిఠాపురం ప్రజలకు ప్రత్యేక లేఖ**

పిఠాపురం అభ్యర్థిగా పోటీ చేసిన నన్ను ఆదరించి అండగా నిలిచి మీరు చూపించిన ప్రజలకు ధన్యవాదాలు చెబుతూ పవన్ మరో లేఖ విడుదల చేశారు. పిఠాపురం నుంచి నేను పోటీ చేస్తున్నాను అని ప్రకటించగానే స్వచ్ఛందంగా తరలివచ్చి మీ కుటుంబ సభ్యుడిగా భావించి పని చేయడం ఎంతో ఆనందం కలిగించింది. నిన్న జరిగిన ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా రాత్రి 10 గంటల సమయం వరకూ పోలింగ్ లో పాల్గొని రికార్డ్ స్థాయిలో 86.63 శాతం ఓటింగ్ నమోదు అవ్వడం అనేది మీ ప్రేమను తెలియజేస్తుంది. ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జన సైనికులు, టిడిపి, బిజేపి కార్యకర్తలు వ్యవహరించిన తీరు అభినందనీయమన్నారు.

**వర్మకు ప్రత్యేక కృతజ్ఞతలు**

పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నాను అని తెలియగానే ఎంతో బలమైన క్యాడర్ ఉన్నప్పటికీ తన సీట్ త్యాగం చేసి సంపూర్ణ మద్దతు ప్రకటించిన పిఠాపురం టిడిపి ఇంచార్జ్ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ గారికి, వారి కార్యకర్తలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు పవన్. ఈ ఎన్నికల్లో వర్మ అందించిన సహకారం మరువలేనిదన్నారు. భవిష్యత్తులో కచ్చితంగా ఆయన చట్టసభల్లో అడుగుపెట్టి ప్రజల తరపున బలంగా పని చేస్తారని నమ్ముతున్నాను. అలాగే రానున్న రోజుల్లో పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి కోసం వర్మ గారి అనుభవం వినియోగించుకుంటూ కలిసికట్టుగా ముందుకు వెళ్తామన్నారు.

**ప్రచారం చేసిన వారికి ధన్యవాదాలు**

పిఠాపురంలో నేను పోటీచేస్తున్నాను అని తెలియగానే తమ సినీ కుటుంబ సభ్యుడికి అండగా ఉండేందుకు తమ సినిమాలు, ధారావాహికలకు గ్యాప్ ఇచ్చి ముందుకు వచ్చి పిఠాపురంలో ప్రతీ గడపకు వెళ్ళి ప్రచారం చేసిన సినీ, బుల్లి తెర నటీ, నటుల ప్రేమ నన్ను కదిలించిందని పవన్ తెలిపారు. నా విజయం కాంక్షిస్తూ ఎంతోమంది అగ్ర కథానాయకుల నుంచి, నవతరం నటుల వరకు అందరూ మద్దతు ప్రకటించడం సంతోషాన్నిచ్చింది. ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. అలాగే దేశ విదేశాల నుండి ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి తరలివచ్చి తమ మాతృభూమి అభివృద్ధి ఆకాంక్షను వెల్లడించిన ఎన్నారై జనసైనికులకు నా అభినందనలు . పిఠాపురంలో మార్పుకు ముందడుగు వేసేందుకు పనిచేసిన ప్రతీ ఒక్క నాయకుడికి పిఠాపురం నియోజకవర్గాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తానని మాటిచ్చారు.


రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# భక్తులతో పోటెత్తిన తిరుమల.. అన్ని కంపార్ట్మెంట్లు ఫుల్‌టీ దర్శనానికి ఎంత సమయం పడుతుందంటే!



అమరావతి : కలియుగ ప్రత్యక్ష దైవం.. కోరి కొలిచిన వారి కొంగుబంగారంగా భక్తుల కోరికలను తీర్చే శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య సన్నిధి తిరుమల పుణ్యక్షేత్రానికి భక్తులు పోటెత్తుతున్నారు.శ్రీవారిని దర్శించుకోవడానికి వస్తున్న భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతుంది. తిరుమలలో స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులతో కంపార్ట్మెంట్లన్ని నిండి వెలుపల క్యూ లైన్ లలో కూడా వేచి చూస్తున్న పరిస్థితి ఉంది.ఇక తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక దర్శనానికి 5 గంటల సమయం పడుతుండగా, సర్వదర్శనం కోసం 24 గంటల సమయం పడుతున్నట్టుగా తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. ఇదిలా ఉంటే బుధవారం రోజు 81,930 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, 41,224 మంది తలనీలాలు సమర్పించారని, హుండీలో 3.90 కోట్ల కానుకలు వేసారని పేర్కొన్నారు.మొన్న సర్వదర్శనం కోసం భక్తులకు 18 గంటల సమయం పట్టిందని వెల్లడించారు. ఇదిలా ఉంటే తాజాగా నిన్న 76,369 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని, 41,927 మంది తలనీలాలు సమర్పించారని టీటీడీ పేర్కొంది. ఇక నిన్న శ్రీవారి హుండీ ఆదాయం 3.63 కోట్లుగా పేర్కొంది. ప్రస్తుతం భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి 24 గంటల సమయం పడుతుందని వెల్లడించింది.ఇక 300 రూపాయల ప్రత్యేక దర్శనానికి సుమారు 9 గంటల నుంచి పది గంటల సమయం పడుతుందని వెల్లడించింది. రెండు తెలుగు రాష్ట్రాలలోనూ విద్యార్థులకు పరీక్షలు ముగియడంతో వేసవి సెలవులు కావడంతో భక్తులు తిరుమలకు పోటెత్తారు. అయితే వేసవి ఆరంభంలో విపరీతంగా ఎండలు ఉండడంతో తిరుమలలో భక్తుల రద్దీ తగ్గింది. కానీ ఇప్పుడు వర్షాలు కురుస్తున్న క్రమంలో వాతావరణం చల్లబడడంతో తిరుమలకు భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు.ఇక తిరుమలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి మాత్రమే కాకుండా పొరుగు రాష్ట్రాలన్నీ తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి తరలివస్తున్నారు. ఇక తిరుమలలో భక్తుల తాకిడి పెరిగిన దృష్ట్యా వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ అధికారులు చర్యలు తీసుకున్నారు. వారికి అల్పాహారం, పాలు, మంచినీటి వసతిని కల్పించారు. తిరుమలలో మున్ముందు భక్తుల తాకిడి మరింత పెరుగుతుందని టీటీడీ అంచనా.

# నివురుగప్పిన నిప్పులా ఏపీ ? ఫలితాలపై నిఘా హెచ్చరికల వెనుక ?



అమరావతి : ఏపీలో ఈసారి ఎన్నికల్లో నమోదైన భారీ పోలింగ్ శాతంపై దేశమంతా చర్చించుకుంటోంది. అదే సమయంలో పోలింగ్ రోజు మొదలైన హింసాత్మక ఘటనలు మూడు రోజుల పాటు కొనసాగడం కూడా చర్చనీయాంశంగా మారింది.అయితే పోలింగ్ శాతం పెరగడానికీ, హింసాత్మక ఘటనలకు కూడా లింక్ ఉందన్న చర్చ జరుగుతోంది. తమ అభిమాన పార్టీలకు ఎలాగైనా గెలిపించుకోవాలన్న పట్టుదల పోలింగ్ శాతం పెంపుతో పాటు హింసకూ కారణమైంది.ముఖ్యంగా పల్నాడు, రాయలసీమ ప్రాంతాల్లో ఇన్నాళ్లూ నివురుగప్పిన నిప్పులా ఉన్న రాజకీయాలు ఎన్నికల పోలింగ్ వేళ బహిర్గతం అయ్యాయి. ఐదేళ్లుగా తమను అణగదొక్కిన అధికార పార్టీ నేతల్ని టార్గెట్ చేస్తూ విపక్ష నాయకులు చెలరేగిపోయారు. అదే సమయంలో విపక్షం నుంచి ఎన్నికల్లో గట్టిపోటీ ఇచ్చిన నేతల్ని టార్గెట్ చేస్తూ అధికార పక్ష నేతలు కూడా రెచ్చిపోయారు. దీంతో పల్నాడుతో పాటు రాయలసీమలోని పలు ప్రాంతాల్లో ఘర్షణలు చెలరేగాయి. సహజంగానే వీటిని నిఘా వర్గాలు ఊహించలేదు.ఎన్నికల పోలింగ్ తో అంతా ముగిసిపోయిందని నిఘా వర్గాలు చేతులు దులుపుకున్నాయి. దీంతో ఐదు జిల్లాల్లో ఎన్నికల తదనంతర హింస చెలరేగింది. చివర్లో మేల్కొన్న పోలీసులు ఈసీ హెచ్చరికలతో రంగంలోకి దిగి నేతల్ని హౌస్ అరెస్టులు చేశారు. అయితే ఇప్పటికీ పరిస్థితి నివురుగప్పిన నిప్పులాగే ఉందని తాజాగా అందుతున్న నిఘా హెచ్చరికలు స్పష్టం చేశాయి. ముఖ్యంగా ఫలితాల తర్వాత మరోసారి హింసాత్మక ఘటనలు జరిగే అవకాశం ఉందన్న నిఘా హెచ్చరికల వెనుక కీలక కారణాలు కనిపిస్తున్నాయి.నువ్వా నేనా అన్నట్లుగా సాగిన ఎన్నికల్లో రేపు ఎవరో ఒకరు గెలవడం ఖాయం. కానీ పథకాలపై అధికార పార్టీ, ప్రభుత్వ వ్యతిరేకతపై విపక్షాలు భారీగా ఆశలు పెట్టుకున్నాయి. ఇందులో ఎక్కడైనా తేడా వచ్చి ఫలితాలపై ఆ ప్రభావం కనిపిస్తే మాత్రం ఎన్నికల ఫలితాల్ని కూడా వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేపట్టే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈసారి నిఘా వర్గాలు అప్రమత్తంగా ఉన్నాయి. ఫలితాలకు ముందు కూడా అవాంఛనీయ ఘటనలు జరగవచ్చని పోలీసు వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే కారణం మాత్రం తిరిగి హోరాహోరీగా సాగిన ఎన్నికలు, రేపు తేడా వస్తే జీర్ణించుకోలేని పరిస్థితుల్లో అన్ని రాజకీయ పార్టీలు ఉండటమే.

# ఆంధ్రప్రదేశ్ ఎవరి కంట్రోల్‌లో ఉంది ?, చెయ్యి జారిపోయిందని సీరియస్, మాట వినకుంటే !



అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీ ఎన్నికలు, లోక్ సభ ఎన్నికలు ఒకే విడతలో ఒకే రోజు జరగడంతో అన్ని పార్టీల నాయకులు పోలింగ్ ఫలితాలపై అనేక ఆశలు పెట్టుకున్నారు.ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఎన్నికల్లో పోటీ చేసి అధికారం దక్కించుకోవాలని అనేక ప్రయత్నాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న వైసీపీ మరోసారి అధికారంలోకి రావాలని ప్రయత్నించింది.అయితే ఎన్నికలు పూర్తి అయిన తరువాత ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో రాజకీయ కక్షలతో దాడులు జరిగాయి. పల్నాడు, తిరుపతి, తాడిపత్రిలో జరిగిన సంఘటనలతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ లో జరిగిన గొడవల విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం చాలా సీరియస్ అయ్యింది. తాము ఎన్నిసార్లు హెచ్చరించినా అధికారులు సరైన జాగ్రత్తలు తీసుకోలేదని ఈసీ మండిపడింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ సెకరెట్రీ జవహర్ రెడ్డి, డీజీపీని ఢిల్లీకి పిలిపించుకున్న ఈసీ వివరణ కోరింది. ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన వివరణతో ఈసీ అసహనం వ్యక్తం చేసిందని తెలిసింది. ఈ దెబ్బకు మీడియాతో మాట్లాడకుండా వెనుక గేటు నుంచి సీఎస్, డీజీపీ చిన్నగా జారుకున్నారు. ఇద్దరు అధికారులు ఇచ్చిన వివరణతో ఎన్నికల అధికారులు అసహనం వ్యక్తం చేశారని తెలిసింది. ఈ దెబ్బకు ఆంధ్రప్రదేశ్ విషయంలో ఈసీ సీరియస్ అయ్యింది.ఈసీ దెబ్బకు ఆంధ్రప్రదేశ్ లోని ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల మీద వేటుపడింది. కొందరు అధికారులను బదిలి చెయ్యడంతో కొందరిని సస్పెండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చెలరేగిన హింసకు వైసీపీ నాయకులకు కొమ్ముకాసిన అధికారులపై వేటు పడటంతో ఆంధ్రప్రదేశ్ లో ఉద్యోగాలు చేస్తున్న ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు ఉలిక్కిపడ్డారు. ఎన్నికల కౌంటింగ్ పూర్తి అయ్యే వరకు తాము చెప్పినట్లు నడుచుకోవాలని ఆంధ్రప్రదేశ్ లోని అధికారులను ఈసీ హెచ్చరించిందని తెలిసింది.ఆంధ్రప్రదేశ్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టిన ఈసీ ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు, ఎస్పీల నుంచి నివేదికలు తెప్పించుకుంటున్నదని తెలిపింది, ప్రభుత్వ ఉద్యోగాల చేస్తున్న వారు ఉద్యోగుల్లా ఉండాలని, ఏ పార్టీ నాయకులకు కొమ్ముకాయకూడదని, నియమాలు ఉల్లంఘించి నాయకులు చెప్పినట్లు తల ఊపుకుంటూ వెళ్లి వారు చెప్పినట్లు చేస్తే పరిస్థితులు వేరుగా ఉంటాయని ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు ఈసీ హెచ్చరించిందని తెలిసింది. ఆంధ్రప్రదేశ్ ను కంట్రోల్ లోకి తీసుకున్న ఈసీ ప్రత్యేక అధికారులతో ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్నదని తెలిసింది.

# అదే 23... పోలింగ్ శాతంతో చంద్రబాబును సాయిరెడ్డి ట్రోలింగ్..!

అమరావతి : ఏపీలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డికీ, టీడీపీ అధినేత చంద్రబాబుకీ మధ్య వైరం అందరికీ తెలిసింది. అవకాశం దొరికితే చాలు చంద్రబాబును ట్వీట్లతో ఆడుకునేందుకు సాయిరెడ్డి ఎప్పుడూ సిద్దంగా ఉంటారు.ఇదే క్రమంలో తాజాగా జరిగిన ఎన్నికల పోలింగ్ శాతం రూపంలో మరోసారి ఆయనకు అవకాశం దొరికింది. దీన్ని ఆయన వదులుకుంటారా ? మరోసారి చంద్రబాబును దీనికి లింక్ చేస్తూ ట్వీట్ పెట్టేశారు.రాష్ట్రంలో ఈసారి నమోదైన తుది పోలింగ్ శాతం 81.86గా ఈసీ తాజాగా ప్రకటించింది. ఇందులో ఉన్న నాలుగు సంఖ్యలు 8186ని కలిపితే 23 అవుతుంది. గత ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యేల సంఖ్య 23. అంతకు ముందు వైసీపీ నుంచి టీడీపీ లాక్కున్న ఎమ్మెల్యేల సంఖ్య కూడా 23. ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ గతంలో వైఎస్ జగన్ దేవుడి స్క్రిప్ట్ అంటూ పదే పదే విమర్శలు చేసేవారు. ఇప్పుడు పోలింగ్ శాతంలో నంబర్లు అన్నీ కలిపితే 23 కావడంతో సాయిరెడ్డి ఇక అందుకున్నారు.రాష్ట్రంలో పోలింగ్ శాతంపై ఈసీ చేసిన ప్రకటనలో పేర్కొన్న గణాంకాలను పోస్టు రూపంలో ప్రస్తావిస్తూ, మరోవైపు చంద్రబాబు ఫొటో పెట్టి పోలింగ్ శాతంలో నంబర్లన్నీ కూడితే



23 నంబర్ వస్తుందని చూపిస్తూ విజయసాయిరెడ్డి ఎక్స్ లో పోస్టు పెట్టారు. ఇప్పటికే వైసీపీ నాయకులు ఇదే విషయాన్ని సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో ట్రోల్ చేస్తున్నారు. ఇప్పుడు వారికి సాయిరెడ్డి ట్వీట్ కూడా దొరకడంతో పండగ చేసుకుంటున్నారు. ఈసారి కూడా టీడీపీకి 23 సీట్లే అంటూ వైరల్ చేస్తున్నారు.

# విశాఖలో చెవిరెడ్డి స్కామ్ వెయ్యి కోట్లు..పీతల మూర్తి సంచలన వ్యాఖ్యలు




విశాఖపట్నం: నిత్యం దైవ నామస్మరణలో ఉన్నట్లు కనిపించే వైసీపీ శాసనసభ్యుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనకు ఏమాత్రం సంబంధం లేని విశాఖకు వెయ్యి కోట్ల రూపాయలకు పైగా పంగనామాలు పెట్టారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు.క్రైస్తవుడైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను హిందువులు వ్యతిరేకించకుండా ఆయన ఇంట్లో గోశాల ఏర్పాటు చేసి పదేపదే ఆలయ సెట్లు నిర్మించి ఆ పలుకుబడితో విశాఖలో భారీ స్కాములు చేసేశారని గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు.

**ఋషికొండ విధ్వంసకుడు, వ్యాపారి ఆయనే..**

బినామీలతో ఋషికొండను విధ్వంసం చేయించిన చెవిరెడ్డి భాస్కర రెడ్డి వేల లారీల గ్రావెల్‌తో వందల కోట్లు సంపాదించారని, ఋషికొండను తవ్వగా వచ్చిన రాళ్లను నిబంధనలకు విరుద్ధంగా సముద్రం ఒడ్డున సీఆర్‌జెడ్ ప్రాంతంలో డంపు చేయించిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అక్కడి ఎర్ర మట్టిని మాత్రం విశాఖ పోర్టుకు తరలించి భారీగా లబ్ధి పొందారని అన్నారు. గంగవరం పోర్టు అధినేత ముఖ్యమంత్రి జగన్ కి సన్నిహితులు కావడం, స్వయంగా కారు చౌకగా పోర్ట్ లోని విక్రయించడానికి చెవిరెడ్డి సొమ్ము చేసుకొని మట్టి కాంట్రాక్ట్ తెచ్చుకున్నారని, ఆ కారణంగానే ఋషికొండపై అవసరం లేని చోట, నిర్మాణాలు లేని చోట కూడా లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వి అమ్ముకున్నారని ఆరోపించారు. విశాఖ పోర్ట్ ట్రస్ట్ లో ఆదాని నిర్మిస్తున్న బెర్త్ లు అవసరాల కోసం వందల కోట్ల విలువైన ఈ మట్టిని తరలించి అమ్ముకుని సొమ్ము చేసుకున్నారని అన్నారు.

**పెందుర్తి గుర్రంపాలెం లో భారీ స్కాం..**

"తనకు ఏమాత్రం సంబంధం లేని పెందుర్తి నియోజకవర్గం గుర్రంపాలెం లో 200 ఎకరాల్లో క్వారీయింగ్ చేసి వందల కోట్లు సంపాదించారు. ప్రభుత్వం పరిశ్రమలకని కేటాయించిన ఈ భూమిలో చాలా తెలివిగా మైనింగ్ చేశారు. ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం కాదని ప్రభుత్వ అధికారులతోనే సర్టిఫై చేయించి తన మైనింగ్ అవసరాలకు వాడుకున్నారు. కేవలం మైనింగ్ చేసేందుకే ఈ భూమిని పరిశ్రమలకు పనికి రాదని పలుకుబడితో సర్టిఫై చేయించారు. ప్రస్తుత పర్యాటక శాఖ మంత్రి రోజా ఏపీఐఐసీ చైర్మన్ గా ఉండగా ఈ భూములకు 'నాట్ ఫిట్ ఫర్ ఇండస్ట్రీస్' అనే సర్టిఫికెట్ మంజూరు చేయించి దాని ఆధారంగా ఆ భూముల్లో మైనింగ్ చేసి సొమ్ము చేసుకున్నారు." అని ధ్వజమెత్తారు.

**ఫార్మాసిటీలో దంపులు..**

"పరవాడ లోని ఫార్మాసిటీలో పలువురు పారిశ్రామికవేత్తలను బెదిరించి, భయపెట్టి రసాయన వ్యర్థాలు దంపులను చెవిరెడ్డి స్వాధీనం చేసుకున్నారు. అప్పట్లో ఉత్తరాంధ్ర వైసీపీ ఇన్చార్జి పనిచేసిన రాజ్యసభ సభ్యుడు పి. విజయ్ సాయి రెడ్డి ద్వారా ఈ దంపులతో వ్యాపారం చేసుకుంటున్నారు. ఈ కారణంగానే ఫార్మా సిటీ లో తరచూ ప్రమాదాలు జరిగినా అధికారులు ధైర్యంగా ఎవరిపైనా చర్యలు తీసుకోలేక పోతున్నారు" అని ఆరోపించారు.

**చెవిరెడ్డి బాటలో ఇంకెందరో..?**

తిరుపతి జిల్లా చంద్రగిరి శాసనసభ్యుడిగా ఉన్న చెవిరెడ్డి విశాఖకు వచ్చి ఐదేళ్లలో 1000 కోట్లకు పైగా వ్యాపారం చేశారంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో దోపిడీ ఎంతగా సాగిందో అర్థం చేసుకోవచ్చన్న అనుమానం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ దోపిడీ బృందం ఆస్తులను దోచుకుని ప్రకృతి వనరులను ధ్వంసం చేసింది. వీటన్నిటి పైన ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నామని, రానున్న కూటమి ప్రభుత్వం వీటన్నింటి పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిందిగా కూటమి అధినేతలకు విజ్ఞప్తి చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జనసేన చోడవరం నియోజకవర్గ ఇంచార్జి పి వి స్ న్ రాజు,ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయ కర్త నాగలక్ష్మి చౌదరి,టీడీపీ జోన్ కోఆర్డినేటర్ పోతన్నరెడ్డి,వార్డు అధ్యక్షుడు పోతు వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.

# హోర్డింగ్ కూలిన ప్రాంతంలో రోడ్ షో నిర్వహించడం అమానవీయం

ముంబయి: దేశ వాణిజ్య రాజధాని ముంబయిలో ఇటీవల ఇనుప హోర్డింగ్ కుప్పకూలి 16 మంది ప్రాణాలు కోల్పోయిన ప్రాంతం మీదుగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ రోడ్ షో నిర్వహించడం అమానవీయమని శివసేన (యూబీటీ) రాజ్యసభ సభ్యుడు సంజయ్‌రౌత్ విమర్శించారు.బుధవారం ఘాట్‌కోపర్ ఈస్ట్ నుంచి ఘాట్‌కోపర్ వెస్ట్ వరకు ప్రధానమంత్రి రోడ్‌షో కోసం 12 గంటల మెట్రో రైలు సేవలను నిలిపివేశారని, రహదారులను మూసివేశారని గురువారం ఆయన ఆరోపించారు. "ఒక వ్యక్తి ప్రచారం కోసం రోడ్లను మూసివేయడం, ప్రజలకు అసౌకర్యం కలిగించడం గతంలో ఏనాడూ చోటుచేసుకోలేదు. హోర్డింగ్ కూలి ప్రజలు మరణించిన ప్రాంతంలో రోడ్‌షో నిర్వహించడం అమానవీయం" అని పేర్కొన్నారు. ఘాట్‌కోపర్‌లోని సమతా నగర్‌లో సోమవారం సాయంత్రం 4.30 గంటలకు 100 అడుగుల ఎత్తైన ఇనుప హోర్డింగ్ బలమైన ఈదురు గాలుల కారణంగా పక్కనే ఉన్న పెట్రోల్ పంపుపై పడిన సంగతి తెలిసిందే.

**కర్మఫలం అనుభవిస్తాయి: ఎన్‌సీపీ (ఎస్పీ)**

హోర్డింగ్ కూలిన ప్రాంతంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ రోడ్ షో నిర్వహించడంపై ఎన్‌సీపీ (ఎస్పీ) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇందుకు సంబంధించి లోక్‌సభ ఎన్నికల్లో ముంబయి నగరంలో భాజపా, దాని మిత్రపక్షాలు కర్మఫలం అనుభవిస్తాయని ఆ పార్టీ అధికార ప్రతినిధి క్లాయిడ్ క్రాస్టో ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హోర్డింగ్ ప్రమాదం కారణంగా విషాదం అలముకున్న సమయంలో.. గోరుచుట్టుపై రోకలి పోటు అన్న చందంగా ప్రధాని రోడ్ షో సాఫీగా సాగడం కోసం పోలీసులు రహదారులను



మూసివేశారని, మెట్రో, లోకల్ రైలు సేవలను రద్దు చేశారని ఆయన ఆరోపించారు.

**16కు చేరిన మృతుల సంఖ్య**

ఘాట్‌కోపర్‌లో హోర్డింగ్ కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య 16కు చేరింది. శకలాలను తొలగిస్తుండగా.. బుధవారం రాత్రి మరో రెండు మృతదేహాలు బయటపడ్డాయి. మరణించిన వారిని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) విశ్రాంత మేనేజర్ మనోజ్ చన్సోరియా(60), ఆయన భార్య అనిత(59)గా పోలీసులు గుర్తించారు. 66 గంటలపాటు కొనసాగిన గాలింపు చర్యలు గురువారం ఉదయం 10.30 గంటలకు పూర్తయినట్లు జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్‌ఎఫ్) అధికారి ఒకరు తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించి పరారీలో ఉన్న 'ఇగో మీడియా ప్రైవేట్ లిమిటెడ్' డైరెక్టర్ భవేశ్ భిండేను పోలీసులు గురువారం రాజస్థాన్‌లో అరెస్టుచేశారు.

# 2009లో వచ్చిన ఫలితాలే.. 2024లో రిపీట్ అవుతాయి!



అమరావతి : పోలింగ్ పర్సంటేజ్ ప్రభుత్వానికి వ్యతిరేకం అనే అంచనాలు తప్పు అని మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు.2009లో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి మీద మహాకూటమి పోరాటం చేస్తే.. ఆ ఎన్నికల్లోనూ పోలింగ్ పెరిగిందన్నారు. 2009లో వచ్చిన ఫలితాలే 2024లో రిపీట్ అవుతాయని మంత్రి అమర్నాథ్ ధీమా వ్యక్తం చేశారు. ఏపీలో అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు మే 13న ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల ఫలితాలు జూన్ 4న విడుదల కానున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో ఈసారి పోలింగ్ శాతం 81.86గా నమోదైందని ఈసీ ప్రకటించింది. 2014లో 78.90శాతం పోలింగ్ నమోదు కాగా.. 2019లో 79.80శాతం పోలింగ్ నమోదైంది. 2019 ఎన్నికలతో పోలిస్తే.. ఈసారి 1.5శాతం వరకు పెరిగింది. రికార్డు పోలింగ్ పర్సంటేజ్ ప్రభుత్వానికి వ్యతిరేకం అని టీడీపీ అంటోంది. ఈ నేపథ్యంలోనే మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పందించారు.'పోలింగ్ పర్సంటేజ్ ప్రభుత్వానికి వ్యతిరేకం అనే అంచనాలు తప్పు. 2009లో మహాకూటమి వైఎస్సార్ మీద పోరాటం చేస్తే ఆ ఎన్నికల్లోనూ పోలింగ్ పెరిగింది. 2009లో వచ్చిన ఫలితాలే 2024లో రిపీట్ అవుతాయి. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలని ఉద్దేశంతోనే జనం పోటెత్తి ఓటేశారు. గతంలో వచ్చిన దానికంటే ఒక్క సీటైనా ఎక్కువ వస్తుందని మా విశ్వాసం. గ్రామీణ ఓటర్లు వైసీపీ పక్షాన నిలబడ్డారు. ఏకపక్షంగా విజయం సాధిస్తాం. వైసీపీ ఎంపీల మద్దతు కేంద్రానికి ఖచ్చితంగా అవసరం అవుతుంది' అని మంత్రి గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు.

# డీఎస్పీ చైతన్య యూనిఫాం తీసేసి.. వైకాపా కండువా వేసుకుంటే బెటర్: వర్ల రామయ్య

అమరావతి: వైకాపా మూకలకు సహకరించి డీఎస్పీ చైతన్య... పోలీసు దుస్తులు తీసేసి, వైకాపా కండువా వేసుకోవాలని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజమెత్తారు.వైకాపా ఎమ్మెల్యే పెద్దారెడ్డి సేవలో తరించిన ఆయనపై 23 ప్రైవేటు ఫిర్యాదులు ఉన్నాయని గుర్తుచేశారు. మాచర్ల, చంద్రగిరి సహా రాష్ట్రవ్యాప్తంగా వైకాపా మూకలకు సహకరించిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండు చేశారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం రావడం తథ్యం.. ఆ భయంతోనే ప్రభుత్వ కార్యాలయాల్లో కీలక దస్త్రాలు, నోట్ ఫైల్స్, జీవోలను మాయం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ జోక్యం చేసుకొని ఒక్క ఫైల్ కూడా దగ్ధం కాకుండా చూడాలని కోరారు. కొత్త ప్రభుత్వం ఏర్పడకుండానే హడావుడిగా 'ఈ-ఆఫీస్'ను ఎలా మూసేయిస్తారని సీఎస్ జవహర్‌రెడ్డిని ప్రశ్నించారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో గురువారం వర్ల రామయ్య విలేకరులతో మాట్లాడారు.

# Why Adani Ports shares are falling today

Shares of Adani Ports and Special Economic Zone Ltd (APSEZ) dropped during early trading on Friday after Norway's central bank, Norges Bank, blacklisted Adani Group firm and two other entities from its portfolio, citing ethical concerns.Norges Bank manages the Sovereign Wealth Fund, the world's largest sovereign wealth fund.The bank's executive board decided to exclude India's Adani Ports from its government pension fund, pointing to the risk that the operator contributes to 'serious violation of individuals' rights in the situation of war or conflict.'Following this news, shares of Adani Ports and Special Economic Zone Ltd fell more than 1.8% to Rs 1,320.55 on Friday.The company's total market capitalisation now stands at about Rs 2.88 lakh crore. The stock had closed at Rs 1,344.75 in the previous trading session.Adani Ports has been under observation since March 2022. The decision to exclude the company is based on a recommendation from the Council on Ethics dated November 21, 2023, according to Norges Bank.The other two companies blacklisted by Norges Bank are US-based L3Harris Technologies and China's Weichai Power.The recent decline in Adani Ports shares has seen support around its 100-day moving average (DMA) set at Rs 1,250, according to Avdhut Bagkar, Derivatives & Technical Analyst at StoxBox."Until this support mark is defended, the price action is anticipated to scale higher levels in the following sessions. The next major move is projected to occur over Rs 1,400, which seems to act as an immediate barrier. Once this mark is crossed, the price is set to reach Rs 1,550," Avdhut Bagkar, told Business Today.Adani Ports, the largest ports operator, reported a consolidated net profit of Rs 2,040 crore for the quarter ended March 2024, a growth of 76.2% on a year-on-year (YoY) basis.The Adani Group firm recorded revenue from operations of Rs 6,896.5 crore, up 19% YoY.At the operational level, Ebitda for the quarter increased 24% to Rs 4,045 crore, while the Ebitda margin improved to 58.6% from 56.4%.With incremental cargo volumes of 100 MMT achieved in less than two years, APSEZ is well poised to achieve 500 MMT of cargo volumes in 2025.BNP Paribas stated that capital expenditure would increasingly be aligned to transform Adani Ports into an integrated logistics play.This included the Gopalpur acquisition in its valuation at the acquisition price, offset by lower Ebitda estimates for the logistics segment, resulting in a target price of Rs 1,562."Slowing EXIM trade volumes and worsening of Adani Group




leverage metrics are the key investment risks," it said.The company reiterated its calibrated growth approach, particularly focusing on the logistics business, according to JM Financial."We tweak our FY25-26 EPS by 2-3% to reflect 4QFY24 performance and improved outlook. We value APSEZ at 18 times EV/Ebitda and arrive at a March 2025 target of Rs 1,660," said JM Financial, with a buy rating after Q4 results.

## Surat-Chennai Expressway: Know Features, Budget, Connecting Cities And More



The country's longest expressway is being constructed to connect the cities of Delhi and Mumbai, which is already partially accessible.The Delhi-Mumbai Expressway covers a distance of around 1350 kilometres. But do you know which is set to be the second longest expressway of the country and which cities it will connect to? The Surat-Chennai Expressway is set to be the second longest expressway in the country which is set to cover a distance of 1271 kilometres. This expressway is set to connect Chennai with Surat via the western ghats. The construction work of the new expressway is expected to be completed within the next two years. The expressway built by the National Highways Authority of India (NHAI) is set to have a speed limit of 120 kms per hour. The estimated cost of the construction of the expressway is around Rs 50,000 crore. Currently, the expressway is being constructed with 4 lanes, which can be expanded to a 6 lane or an 8 lane expressway in the future.After the completion of the expressway between the city of Chennai and Surat, the travelling distance will be reduced to 1270 kilometres from 1600 kilometres. Presently, the travelling time to cover the distance is around 35 hours, which is set to be reduced to just 18 hours which is approximately half the time that is required today. The National expressway is set to pass through 6 states of the country which include Gujarat, Maharashtra, Karnataka, Telangana, Andhra Pradesh and Tamil Nadu. It is also set to connect some important cities including Tirupati, Kadapa, Kurnool, Kalaburagi, Solapur, Ahmednagar, and Nashik. Honourable Prime Minister Narendra Modi inaugurated the Chennai-Surat Expressway Project under the scheme of Bharatmala Pariyojna in October 2021. The construction work of the expressway is expected to be completed within December 2025. Following the completion of the grand project, the road is set to connect the southern part of the country directly with the western part of the country.The upcoming corridor is expected to boost the trade in the connecting states which will surely enhance the industrial development of the place. The Surat-Chennai Expressway will also help to develop tourism in Andhra Pradesh, Maharashtra and in few parts of Karnataka.

## Google just made it easier to create formatted tables in Google Sheets, here is how it works



Creating a good Excel sheet is a skill that is still much respected in the corporate world. And formatting a table with large data in Google Sheets can take a good amount of time and effort.However, thanks to Google, that will not be the case. The tech giant has introduced a new feature that makes it possible for users to create a fully formatted table in just one click via Google Sheets.The company wrote on a support page, "We know it can be time consuming to perform repetitive tasks like updating data in a spreadsheet. In addition, maintaining the structure and format of the data can be difficult when there are multiple people updating the document."To help solve for this, we're excited to announce tables in Google Sheets. With tables, you can simplify and accelerate spreadsheet building by bringing format and structure to unorganised ranges. By selecting your data range and going to Format > Convert to table, Sheets now does the heavy lifting to format and organize data with a polished design including column types, filters, color coding, dropdown menus and more.This new functionality is designed to transform blocks of data into structured tables with filters and sorting rules quickly and easily. Depending on your position in Google's rollout schedule, you might already have access to this feature or will get it soon.For those who have been managing shared budgets or any form of structured data in Google Sheets, this update is a welcome addition. It eliminates the need to manually set up filters and sorting options piece by piece. Many users have been requesting such a feature for years, and it seems Google has finally delivered.This new feature appears to be inspired by AI-generated tables showcased at Google's recent I/O developer conference, though it is more focused on power users and does not require Gemini integration. If the feature is available in your account, you can use it by selecting your data block and navigating to Format > Convert to table.Upon converting, Sheets will automatically apply filters to each column and add visual row separators, sparing you from the tedious task of manually adjusting row formats. The tables come with pre-formatted column types, filters, and simplified drop-down menu creation.


## If a woman MP is not safe in the CM residence, then what about Women Security in Delhi

Upping the ante, the BJP on Friday attacked the Aam Aadmi Party on the alleged assault on Rajya MP Swati Maliwal and asked why Delhi Chief Minister Arvind Kejriwal was silent on the matter.She said if a woman MP is not safe in the CM's residence, then what about women security in Delhi.Addressing a press conference at party headquarters here, Union Minister Nirmala Sitharaman said Kejriwal was "shamelessly" visiting Lucknow with his Personal Assistant Bibhav Kumar, who is accused of thrashing Maliwal, for a meeting with Samajwadi Party chief Akhilesh Yadav."I demand Delhi CM Kejriwal speak on the Maliwal issue and apologise," she said, adding that it was shameful that CM Kejriwal was seen with Bibhav Kumar."The fact that Swati Maliwal did not register a complaint in Police for 3-4 days (after the incident) means that there was pressure on her from high-level. There is reason to believe that there was enough pressure on her and probably continues on her," she said.Sitharaman said, "…The women in Delhi are asking – can this CM (Delhi CM Arvind Kejriwal) even



provide security to the women in the city? Arvind Kejriwal is responsible for this incident…"Meanwhile, AAP Rajya Sabha MP Swati Maliwal arrived at Tis Hazari Court in Delhi.An FIR was registered in connection with the assault on her yesterday after she filed a complaint with the Police. Delhi CM Arvind Kejriwal's aide Bibhav Kumar has been named in the FIR.Breaking her silence over the alleged misconduct with her at the official residence of Delhi Chief Minister Arvind Kejriwal, AAP Rajya Sabha MP Swati Maliwal on Thursday said that she has given her statement to the police in this regard.She has also urged the Bharatiya Janata Party not to politicise the incident.It was three days after the alleged incident of misbehavior with her involving Kejriwal's PA Bibhav Kumar at the Delhi CM's official residence, she has said that the past few days have been very difficult for her. Taking to social media platform X on Thursday night, Maliwal wrote: " What happened to me was very bad. I have given my statement to the police on the incident that happened to me. I hope that appropriate action will be taken. The last few days have been very difficult for me."She has also expressed that there are elections going on in the country, and the issues of the nation hold more importance than her.The BJP leaders have been slamming the AAP and its leader Kejriwal following the incident questioning as to when their own party leader was not safe at CM house, then how will they ensure the safety of women in Delhi.It was on Monday morning that Maliwal had reached the Civil Lines police station after the police received a PCR call regarding an alleged assault that took place at the CM residence. However, she did not file any formal complaint in this regard at that time and had left the police station.

# Kapil Sibal elected president of Supreme Court Bar Association



Senior Advocate Kapil Sibal has been elected the President of the Supreme Court Bar Association (SCBA) after securing a significant victory in the election.Sibal secured 1,066 votes, a considerable margin over his closest contender, Senior Advocate Pradeep Rai, who received 689 votes.The incumbent president, Senior Advocate Adish C Aggarwala, managed to secure 296 votes, according to tentative figures. Other contenders in the fray were Priya Hingorani, Tripurari Ray, and Neeraj Srivastava.Having been designated a senior advocate in 1983, Sibal's legal career has been illustrious. He is a graduate of Harvard Law School and also served as the Additional Solicitor General of India from 1989-90.This marks Sibal's fourth term as SCBA President. He previously held this position three times, with his most recent tenure being 23 years ago in 2001. He also served in the post in 1995-96 and 1997-98.

# Air Force likely to get its first Tejas Mk-1A fighter aircraft in July



The Indian Air Force (IAF) is likely to get the delivery of its first Tejas Mk-1A fighter aircraft from Hindustan Aeronautics Limited (HAL) in July this year, sources told India Today on Thursday.The integration trials of the first Tejas Mk-1A are currently being done after its first flight, which was done in March this year.The entire process is expected to be completed by July and the first delivery would be done at that time, top defence officials informed India Today.The first aircraft to be delivered in July would be part of the 83 aircraft ordered by the Indian Air Force under a Rs 48,000 crore contract.The Indian Air Force is alsoplanning to place orders for 97 additional such fighters. The Defence Ministry has already issued a tender to Hindustan Aeronautics Limited (HAL) for the acquisition in April.The HAL has three months to respond to the Defence Ministry from the day of the placement of the tender.The tender to buy 97 fighters aims to strengthen the Indian Air Force (IAF), which is currently dealing with a shortage of fighter squadrons, a situation that is likely to deepen further after the phaseout of the MiG series fighter jets from the service.The Tejas Mark-1A is an indigenously designed, developed and manufactured modern 4-plus generation fighter aircraft with more than 65 per cent indigenous components. With an Active Electronically Scanned Array (AESA) radar, Beyond Visual Range (BVR) Missile, modern Electronic Warfare Suite (EWS) and Air-to-Air Refuelling (AAR) capabilities, Tejas MK 1 A is expected to meet the operational requirements of the IAF both in the eastern and western sectors.

# AI fears overblown, says Narayana Murthy on future of jobs

Infosys founder NR Narayana Murthy believes that the fears about artificial intelligence (AI) taking away jobs are exaggerated.He thinks that AI has the potential to create new opportunities and increase human productivity.In a conversation with Moneycontrol during the Infosys Science Foundation (ISF) event, Murthy drew a parallel with the 1970s when computer-aided software engineering tools, known as case tools, were introduced.He said that during the time, many thought these tools would eliminate jobs in software development. However, the opposite happened."The human mind found bigger problems to solve, and the code generator couldn't keep up," said Narayana Murthy.Narayana Murthy sees AI as a tool that should be welcomed and believes that India has progressed to a stage where it can adopt and innovate upon ideas and concepts developed elsewhere. "Today, India is ready to seize ideas gen-



erated elsewhere and use them for our own betterment," he said.He pointed to the example of generative AI and large language models (LLMs) as technologies that India is now exploring and utilising."Our youngsters should invest in new things. It will happen. I am very positive it will happen. But it is a gradual process. It takes time," said the Infosys founder.He believes that today's youth are much smarter than his generation was at their age.Murthy acknowledges that AI will take over some jobs, especially in areas like autonomous driving, operating machines in hazardous environments such as nuclear reactors, and in the field of remote surgery with precision equipment.However, he highlights the importance of using AI as an assistive technology."The smartness is to use AI as an assistive technology, and humans will have to think, how do I welcome this beast, make it my friend and use that wonderful beast to be even more productive," said Naryana Murthy.He believes that the concern about losing jobs should shift to discussions on how to use AI and other emerging technologies to enhance productivity."I think that concern about losing jobs should be replaced by the discussion, debate, and thinking on how we use AI, generative AI, large language models and all of these to make human beings even more productive," he said.

# Jaishankar says he is a 'townhall' person, not mass communicator like Modi, Amit Shah

Talking about his participation in the election campaign as he addressed many seminars and delivered many talks on the Modi government's foreign policies amid the ongoing election, external affairs minister S Jaishankar said he is more comfortable in doing townhall kind of things.In an exclusive interview with Hindustan Times, he also busted the myth that foreign policies do not matter in elections as he said everywhere he goes, he is asked a set of questions on foreign policy.The line between foreign and domestic policy has got blurred, Jaishankar said explaining that India buying Russian oil is a matter of foreign policy but the consumer is the people of the country who will pay at the petrol pump and thus it becomes a domestic policy."I find it very interesting because when I have gone to about nine or 10 states during the elections, I almost invariably get a set of questions on foreign policy. So I think somewhere it has seeped into people's consciousness. What has seeped into it? One, a sense of pride about where Prime Minister Narendra Modi has taken the country. Two, an understanding that some danger outside, it could be a pandemic, it could be terrorism, will not stay outside, and will come home. So it's very interesting. If you look at the BJP manifesto, I think we have given much more space to foreign policy than we have ever given before," Jaishankar said.On his active participation in the election campaign, he said different people have different styles of communication. While Narendra Modi and Amit Shah are extraordinary in mass communication, Jaishankar said he finds himself comfortable in townhall type of addresses. "I find I am much more comfortable and much more effective in doing more of a town hall kind of thing. Sure, town halls can be pretty big. I did one in Mumbai, a day before yesterday, there must have been about 2,000 people," Jaishankar said."Since I became a minister, I have actually spent a lot of my time talking to young people. So, in that sense, a lot of their concerns and interests have been absorbed over the last five years. I find young people are actually very, very taken with what they believe is greater respect today for India at the world stage. They are fascinated. You have no idea how many times this Ukraine issue has come up.



And sometimes, I actually talk to them about other operations. You know we did a very risky operation in Sudan. Our embassy was actually physically occupied by one of the combatant sides. I tell them how for example we organised oxygen supply, the kind of effort we made abroad or how you know there was a time when the US had put a ban on any vaccine ingredients going out…, how we persuaded the US. I think it's good to see that sense of nationalism in young people because often when I travel out, my peer group ministers, they don't have that same degree of optimism in their societies," Jaishankar added.

# What is BJP's Plan B if it doesn't win 272 seats in Lok Sabha elections? Amit Shah's reply

Replying to a media query on the chances of BJP not crossing the halfway mark in the Lok Sabha, union home minister Amit Shah said on Friday that he didn't see the possibility of that happening.He said the BJP didn't need a Plan B.Asked what would be the BJP's course of action if it wins less than 272 seats in the Lok Sabha elections, Amit Shah said: "I don't see any such possibilities. An army of 60 crore-strong beneficiaries are standing with PM Modi, they have no caste or age group...Those who have received all these benefits know Narendra Modi kya hain aur kyun 400 dena chahiye", when asked about BJP's Plan B in case it doesn't reach the majority mark, Amit Shah said the party's Plan A will succeed."Plan B needs to be made only when there is less than a 60% chance for Plan A (to succeed). I am certain that PM Modi will come to power with a thumping majority," he added.Amit Shah said PM Modi



is the biggest supporter of SC, ST and OBC reservations.Asked about BJP's charge that the Congress has been trying to foment a 'North-South divide', Amit Shah said the BJP will emerge as the single largest party in Kerala, Tamil Nadu, Andhra Pradesh, Telangana and Karnataka combined."If someone says that this is a separate country, it is very objectionable...This country can never be divided now. A tall leader of Congress party spoke about dividing north and south India and the Congress party doesn't even deny it or separate itself from the statement. People of the country should think about the agenda of the Congress party...Combining the 5 states of Kerala, Tamil Nadu, Andhra Pradesh, Telangana and Karnataka, BJP is going to emerge as the single largest party in these elections," he said.Amit Shah said more than 400 seats are needed to bring stability to the country's politics. He said the BJP had the mandate to change the Constitution but they never did.He said with 400 seats in the Lok Sabha, the BJP wants to protect borders, make India the third-largest economy in the world, and ensure the welfare of the poor.The Congress claims the BJP wants to amend the Constitution by winning more than 400 seats. The BJP claims the Congress intends to snatch away the reservation benefits of SCs, STs and OBCs, and give them to the Muslim community.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

రాయల్ సినిమా

Dolby ATMOS

రాయల్ స్పోర్ట్స్

# కంగువా.. తెలుగు డీల్స్ ఎలా ఉన్నాయంటే..?

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, యాక్షన్ చిత్రాలు దర్శకుడుగా పేరు తెచ్చుకున్న శివ కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న పాన్ వరల్డ్ మూవీ కంగువా. ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ గా 38 భాషలలో రిలీజ్ చేయడానికి చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తుంది. 300 కోట్లకు పైగా బడ్జెట్ తో టైం ట్రావెల్ కాన్సెప్ట్ తో ఈ సినిమా రెడీ అవుతోంది. ఇప్పటికే కంగువా టీజర్ ప్రేక్షకుల ముందుకు వచ్చి ఆకట్టుకుంది. కచ్చితంగా ఈ సినిమా వరల్డ్ వైడ్ గా వండర్స్ క్రియేట్ చేస్తుందని చిత్ర యూనిట్ అంచనా వేస్తుంది. రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ అదిరిపోయే బ్యాగ్రౌండ్ మ్యూజిక్ కంగువా సినిమాకి అందించినట్లుగా టీజర్ తోనే స్పష్టమైనది. ఈ చిత్రంలో సూర్య రెండు విభిన్నమైన పాత్రల్లో 2 టైం లైన్స్ లలో కనిపిస్తున్నాడు. అందులో ఒకటి ట్రైబల్ వారియర్ క్యారెక్టర్ కావడం విశేషం. ఈ పాత్ర చాలా వైలెంట్ గా ఉండబోతుందని తెలుస్తోంది. కంగువా టీజర్ ని దర్శకుడు శివ ట్రైబల్ వారియర్ క్యారెక్టర్ మీదనే డిజైన్ చేసి ప్రేక్షకులకు అందించారు. ఈ మూవీలో బాబీ డియోల్ ప్రతి నాయకుడిగా కనిపిస్తున్నాడు. దిశాపటాని హీరోయిన్ గా చేసింది. ఇదిలా ఉంటే ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన బిజినెస్ మొదలైపోయింది. డిజిటల్ రైట్స్ ని నెట్ ఫ్లిక్స్ సంస్థ 100 కోట్ల ధరకి కొనుగోలు చేసిందని ఒక టాక్ అయితే వినిపిస్తోంది.

# ఏంటయ్యా అనిరుధ్.. అసలు గ్యాప్ ఇవ్వవా?



ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ శిష్యుడిగా అనిరుధ్ రవిచందర్ సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తక్కువ టైమ్ లోనే అనిరుధ్.. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ గా మారిపోయారు. హీరో ధనుష్.. అనిరుధ్ ను తన సినిమాల ద్వారా పరిచయం చేయగా ఫస్ట్ మూవీతోనే తన టాలెంట్ ఏంటో నిరూపించుకున్నారు ఈ యువ సంగీత దర్శకుడు. కోలీవుడ్ లో విజయ్, అజిత్, రజనీకాంత్ వంటి టాప్ స్టార్ల సూపర్ హిట్ సినిమాలకు అద్భుతమైన మ్యూజిక్ అందించిన అనిరుధ్.. తెలుగులో కూడా స్టార్ హీరోల సినిమాలకు వర్క్ చేశారు. తెలుగు, తమిళంతో పాటు హిందీ చిత్రాలకు కూడా సంగీతం అందిస్తూ దూసుకుపోతున్నారు. ప్రస్తుతం చేతినిండా ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. తారక్ దేవర, కమల్ ఇండియన్ 2, అజిత్ విదా ముయార్చి, రజనీకాంత్ కూలీ, AR మురుగదాస్ SK23తో పాటు మరిన్ని సినిమాలకు వర్క్ చేస్తున్నారు. అలా క్షణం తీరిక లేకుండా మ్యూజిక్ వర్క్ తో బిజీగా ఉంటున్న అనిరుధ్.. తాజాగా మరో సినిమాకు కమిట్ అయినట్లు తెలుస్తోంది. బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ అప్ కమింగ్ మూవీ 'కింగ్ ' కు అనిరుధ్ బాణీలు కట్టనున్నారని టాక్ వినిపిస్తోంది. యాక్షన్ థ్రిల్లర్ గా రానున్న ఈ చిత్రంతోనే షారుఖ్ కూతురు సుహానా ఖాన్ వెండితెర అరంగేట్రం చేయనుంది. మరికొద్ది రోజుల్లో ఈ మూవీ షూటింగ్ గ్రాండ్ గా స్టార్ట్ అవ్వనున్నట్లు సమాచారం. అంతకుముందు.. అనిరుధ్, షారుఖ్ కాంబోలో వచ్చిన జవాన్ సినిమా మ్యూజికల్ గా కూడా భారీ హిట్ అయిన సంగతి తెలిసిందే. అనిరుధ్ అందించిన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ కు అంతా ఫిదా అయిపోయారు. దీంతో అనిరుధ్ టాలెంట్ అండ్ వర్క్ నచ్చి మళ్లీ ఆయనతో కలిసి షారుఖ్ పని చేసేందుకు సిద్ధమయ్యారు. మొత్తానికి అనిరుధ్.. వరుస ఛాన్సులు దక్కించుకుంటున్నారన్నమాట. అయితే మూవీ టీమ్ లో అనిరుధ్ పేరు ఉంటే చాలు.. మ్యూజిక్ అండ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ వేరే లెవల్ లో ఉంటుందని ఫ్యాన్స్ అంతా ఊహించుకుంటున్నారు. అంతలా ఆయన తన మార్క్ ను క్రియేట్ చేసుకున్నారు. కానీ ఇప్పుడు అనేక సినిమాలకు ఆయన పని చేస్తుండడంతో మ్యూజిక్ క్వాలిటీ ఏమైనా తగ్గుతుందేమోనని కొందరు అనుమానపడుతున్నారు. అలా జరిగే అవకాశమే లేదని ఆయన ఫ్యాన్స్ చెబుతున్నారు. ప్రస్తుతం వరుస ప్రాజెక్టులను అనిరుధ్ ఒప్పుకోవడంపై కూడా కొందరు నెట్టింట స్పందిస్తున్నారు. షారుఖ్ ఖాన్, రజనీకాంత్ వంటి టాప్ హీరోల సినిమాలు వదులుకోలేక సైన్ చేస్తున్నారా లేక తన టాలెంట్ ను నిరూపించుకోవడానికి ఒప్పుకుంటున్నారా అనేది తెలియడం లేదని అంటున్నారు. ఏదేమైనా.. ఏ సినిమా విషయంలో కూడా కాంప్రమైజ్ కాకుండా అనిరుధ్ పర్ఫెక్ట్ మ్యూజిక్ అందిస్తే చాలు. మరి చూడాలి ఏం జరుగుతుందో.

# నీల్ - ఎన్టీఆర్.. ఇంతకంటే పవర్ఫుల్ టైటిల్ ఉంటుందా..



జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజుకు సమయం దగ్గర పడుతుండడంతో ఫ్యాన్స్ అయితే అప్డేట్స్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తూ ఉన్నారు. మే 20 న విడుదల కానున్న 'దేవర' సినిమాలోని 'ఫియర్ సాంగ్' తో అసలు బజ్ మొదలు కానుంది. అనిరుధ్ స్వరపరిచిన ఆ సాంగ్ తప్పకుండా పాన్ ఇండియా మార్కెట్ లో మంచి హైప్ క్రియేట్ చేస్తుందనే హోప్స్ తో ఉన్నారు. అయితే ఈ సంతోషం ఇంకా పెంచడానికి మరో విషయం కూడా ఉంది. 'దేవర' తర్వాత ఎన్టీఆర్ నటించబోయే తదుపరి సినిమా గురించి అందరికీ తెలిసిన విషయమే. 'కేజీఎఫ్' డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రాబోతున్న ఆ బిగ్ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ తప్పకుండా అంతకుమించి అనేలా ఉంటుందని చెప్పవచ్చు. ఇప్పటికే దేవర సినిమాలో ఘోరమైన యాక్షన్ సీక్వెన్స్ ఉంటాయని ఒక క్లారిటీ వచ్చేసింది. ఇదే ఇలా ఉంటే ఎన్టీఆర్-నీల్ కాంబినేషన్ సినిమా మాటలకు అందని రేంజ్ లో ఉంటుందని అంటున్నారు. ఇక టైటిల్ విషయంలో కూడా గాసిప్స్ పుట్టుకొస్తున్నాయి. ఈ సినిమాకు 'డ్రాగన్' అనే పవర్ఫుల్ టైటిల్ పరిశీలనలో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ టైటిల్ కథకు మరియు యాక్షన్ సీక్వెన్స్ కు సరిపోయేలా ఉండటంతో, చిత్రయూనిట్ ఈ టైటిల్ పై ఆసక్తిగా ఉందని సమాచారం. 'డ్రాగన్' అనే శక్తివంతమైన టైటిల్ ఎన్టీఆర్ ఇమేజ్ కు కరెక్ట్ గా సరిపోతుంది. ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ లాంటి పవర్ హౌసెస్ కలిసినప్పుడు, 'డ్రాగన్' కంటే సరైన టైటిల్ మరొకటి ఉండదు. ఇది ఎన్టీఆర్ అభిమానులకు మరింత కిక్ ఇస్తుంది. అంతే కాకుండా, ఈ టైటిల్ మరియు ప్రీ-లుక్ పోస్టర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా మే 20 న విడుదల చేయాలని యూనిట్ భావిస్తోందట. ఈ టైటిల్ నిజంగా ఖరారైతే, ఎన్టీఆర్ అభిమానులు విపరీతంగా సంతోషిస్తారు. అభిమానుల ఊహలను దాటిపోయేలా ఉన్న 'డ్రాగన్' టైటిల్ నిజంగా సెట్టయితే ఈ సినిమా, విడుదలకు ముందే భారీ అంచనాలు పెంచుతోంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. 'దేవర' సినిమా నుండి 'ఫియర్ సాంగ్' విడుదలతో పాటు, ఈ కొత్త ప్రాజెక్టు గురించి కూడా అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి డ్రాగన్ అనే ఆ కొత్త టైటిల్ ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి. ఇక ఈ ప్రాజెక్టు మొదలవ్వడానికి కాస్త ఎక్కువ టైమ్ పట్టేలా ఉంది. ముందుగా నీల్ ప్రభాస్ తో సలార్ 2 ని ఫినిష్ చేయనున్నాడు. ఇక ఈ లోపు ఎన్టీఆర్ దేవర 1తో పాటు వార్ 2 షూట్ ఫినిష్ చేయనున్నాడు.

# శ్రీలీల.. హార్ట్ బీట్ పెంచేలా ఆ వయ్యారమేంటీ..



గ్లామరస్ బ్యూటీ శ్రీలీల పెళ్లిసందD మూవీతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టి, రవితేజ తో చేసిన ధమాకా సినిమాతో బాక్సాఫీస్ ను బ్లాస్ట్ చేసేసింది. ఆ మూవీతో వచ్చిన క్రేజ్ తో ఆమె టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. కానీ ఆ తర్వాతి సినిమాలు ఆశించినంత సక్సెస్ ఇవ్వకపోవడంతో ఆమె కెరీర్ లో కొన్ని ఆటుపోట్లు వచ్చాయి. 2023లో శ్రీలీల నటించిన నాలుగు సినిమాలు విడుదలయ్యాయి. వీటిలో భగవంత్ కేసరి మాత్రమే మంచి హిట్ టాక్ అందుకుంది, మిగతా మూడు సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. తాజాగా సంక్రాంతికి వచ్చిన గుంటూరు కారం కూడా మిక్స్డ్ టాక్ తోనే సరిపెట్టుకుంది. విజయ్ దేవరకొండ - గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్టు నుంచి ఆమె తప్పుకోవడం, నితిన్ రాబిన్ హుడ్ మూవీ కూడా మిస్సవ్వడం వంటి పరిణామాలు ఆమెకు కొంత నిరాశ కలిగించాయి. ఈ పరిణామాల మధ్య, శ్రీలీల కొంత సైలెంట్ గా ఉంటూ, కెరీర్ పరంగా ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఆమె కొత్త స్క్రిప్ట్ ల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలని నిర్ణయించుకుంది. అలాగే సోషల్ మీడియాలో కూడా ఈమధ్య మళ్ళీ గ్లామర్ లుక్స్ తో స్పీడ్ పెంచుతోంది. రీసెంట్ గా ఆమె పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తే స్టన్ అవ్వాల్సిందే. బ్లాక్ కలర్ టాప్, బ్లూ జీన్స్ లో వయ్యారంగా స్టిల్స్ ఇచ్చింది. ఇక ఆ ఫోటోలతో అమ్మడు తన లుక్స్ తోనే మాయ చేసేసింది. శ్రీలీల ఎలా కనిపించినా అందమే అనేలా ఆమె ఫాలోవర్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ఇక రీసెంట్ గా ఆమెకు ఓ పెద్ద ఛాన్స్ వచ్చినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కు జోడీగా శ్రీలీల నటించే అవకాశం ఉందట. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో అజిత్ హీరోగా తెరకెక్కుతున్న గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో శ్రీలీల హీరోయిన్ గా ఎంపిక అయినట్లు సమాచారం. ఈ చిత్రాన్ని మార్క్ ఆంటోనీ ఫేమ్ అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. మేకర్స్ ఆమెను సంప్రదించగా, కథ నచ్చి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్. ఈ ప్రాజెక్ట్ పై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఈ వార్త తెలియగానే శ్రీలీల అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈ ప్రాజెక్ట్ తో శ్రీలీల కెరీర్ గ్రాఫ్ పూర్తిగా మారిపోతుందని వారు భావిస్తున్నారు. తెలుగు సినీ పరిశ్రమలో ఆమెకు వచ్చిన ఫ్లాపులు ఈ కోలీవుడ్ బిగ్ బ్రేక్ తో మరచిపోవచ్చని ఆశపడుతున్నారు. శ్రీలీల ఈ భారీ తమిళ ప్రాజెక్ట్ లో ఎలాంటి ఫలితం సాధిస్తుందో చూడాలి.

# సలార్ 2.. మరో భయంకరమైన పాత్ర



ప్రభాస్ నటిస్తున్న సలార్ 2 ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. సంచలన దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈసారి ప్రభాస్ లేకుండా షూటింగ్ ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారు. అందుకు కారణం, ప్రభాస్ నెక్స్ట్ ప్రాజెక్టు "కల్కి 2898 ఏడి" సినిమా ప్రమోషన్స్ లో బిజీగా ఉండనున్నారు. ఈ విషయంలో త్వరలోనే ఒక అప్డేట్ రాబోతోంది. ఇక సినిమాలో స్టార్ట్ క్యాస్ట్ ఏ రేంజ్ లో ఉందో స్పెషల్ గా చెప్పనవసరం లేదు. సలార్ 1 లో భయంకరమైన సైకో విలన్స్ హైలెట్ గా నిలిచారు. ఇక సెకండ్ పార్ట్ శౌర్యంగాపర్వం లో అంతకు మించి అనేలా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. సలార్ 2 చిత్రాన్ని హొంబలే ఫిలిమ్స్ నిర్మిస్తోంది. ఈ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్, శ్రీయా రెడ్డి, శ్రుతి హాసన్, మరియు టిన్ను ఆనంద్ ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఇక లేటెస్ట్ గా వినిపిస్తున్న టాక్ ప్రకారం సినిమాలో మరో భయంకరమైన క్యారెక్టర్ ప్రవేశించబోతున్నట్లు తెలుస్తోంది. ప్రసిద్ధ మలయాళ నటుడు షైన్ టామ్ చాకో ఈ ప్రతిష్ఠాత్మక సీక్వెల్ లో కీలక పాత్ర పోషించనున్నారట. షైన్ టామ్ చాకో పాత్రకు సంబంధించిన వివరాలు ఇంకా వెల్లడి కాలేదు, కానీ అతని పాత్ర పవర్ఫుల్ గా ఉండబోతుందని టాక్స్ వినిపిస్తున్నాయి. మలయాళ సినీ పరిశ్రమలో తన ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న షైన్ టామ్ చాకో విలన్ పాత్రలతో ఒక వైబ్ క్రియేట్ చేయగలడు. నాని నటించిన దసరా సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితమయ్యాడు. ఇప్పుడు సలార్ 2 లో అతను భాగమైతే, తెలుగు సినీ పరిశ్రమలో తన కెరీర్ మరింత మెరుగుపడే అవకాశం ఉంది. షైన్ టామ్ చాకో టాలీవుడ్ లో తన తొలి అడుగు వేస్తూ, దసరా సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. సలార్ 2 లో అతని పాత్ర ఏవిధంగా ఉంటుందోనని ప్రేక్షకులు అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ అవకాశం అతని కెరీర్ కి పెద్ద మలుపు తీసుకురావచ్చని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. సలార్ 2 ప్రాజెక్ట్ పై అంచనాలు ఇప్పటికే గట్టిగా ఉన్నాయి. హై వోల్టేజ్ కాంబినేషన్ లో రూపొందిన ఈ చిత్రం, సలార్ విజయాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో షైన్ టామ్ చాకో పాత్ర ఈ సినిమాకు కొత్త ఉత్సాహం తెచ్చిపెట్టనుంది. అతని పాత్ర గురించి మరిన్ని వివరాలు తెలియజేయాల్సి ఉంది. ఇక సలార్ సినిమా షూటింగ్ ను ఇదే ఏడాదిలో ఫినిష్ చేయాలని దర్శకుడు ప్రణాళికలు రచిస్తూ ఉన్నాడు. ఇక సినిమాను వచ్చే ఏడాది సమ్మర్ తర్వాత విడుదల చేయాలని కూడా అనుకుంటున్నారు. మరి ఈ ప్లాన్ ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి. సలార్ 2 తర్వాత దర్శకుడు ప్రశాంత్ ఎన్టీఆర్ తో తన తదుపరి ప్రాజెక్టును మొదలుపెట్టనున్నాడు.

# వరల్డ్ కప్ జట్టులో హార్దిక్.. విమర్శలపై క్లారిటీ ఇచ్చిన జై షా



టీ20 ప్రపంచ కప్ కోసం భారత్ ప్రకటించిన జట్టుపై విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి. మరీ ముఖ్యంగా వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్య ఎంపిక వెనుక ఒత్తిడి కీలక పాత్ర పోషించిందనే వ్యాఖ్యలు వినిపించాయి. ఐపీఎల్‌లో విఫలమైనప్పటికీ అతడిని తీసుకోవడం సరైంది కాదనే సూచనలు వచ్చాయి. కెప్టెన్ రోహిత్ శర్మ, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌కు పాండ్యను ఎంపిక చేయడం అసలు ఇష్టం లేదనే కథనాలు సోషల్ మీడియాలోనూ హల్‌చల్ చేశాయి. ఈ క్రమంలో బీసీసీఐ ప్రధాన కార్యదర్శి జైషా స్పందించారు. "సెలక్షన్ కమిటీ ప్రకటించిన జట్టు సమతూకంగా ఉంది. సెలక్టర్లు కేవలం ఐపీఎల్ ఫామ్‌పైనే దృష్టి పెట్టలేదు. విదేశాల్లో సదరు ఆటగాడికి ఉన్న అనుభవంపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఇదే విషయాన్ని మరోసారి స్పష్టం చేస్తున్నా. గతంలోనూ ఇలాంటి వ్యాఖ్యలు వినిపించాయి. కఠిన పిచ్‌లు ఉండే విండీస్ - యూఎస్‌ఏలో పొట్టి కప్ జరగనుంది. అనుభవంతోపాటు యువ క్రికెటర్లను ఎంపిక చేశాం. ఇందులో బీసీసీఐ కార్యదర్శిగా నా పాత్ర కేవలం సమాచారం ఇవ్వడం వరకే ఉంటుంది. కెప్టెన్, కోచ్, సెలక్షన్ కమిటీ నిర్ణయం మేరకే జట్టును ఎంపిక చేస్తాం" అని జైషా స్పష్టం చేశారు.

**అప్పుడు అగార్కర్ ఏమన్నాడంటే?**

టీ20 ప్రపంచ కప్ కోసం జట్టును ప్రకటించిన తర్వాత కొద్ది రోజులకు సెలక్షన్ కమిటీ చీఫ్ అజిత్ అగార్కర్, కెప్టెన్ రోహిత్ శర్మ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా హార్దిక్ ఎంపికపై వచ్చిన ప్రశ్నలకు అగార్కర్ స్పందిస్తూ.. "పేస్ ఆల్‌రౌండర్ విభాగంలో ఎక్కువ ప్రత్యామ్నాయాలు లేకపోవడంతో పాండ్యను ఎంపిక చేయక తప్పలేదు. శివమ్ దూబె కూడా జట్టులో ఉన్నాడు. అతడికి విదేశాల్లో పెద్దగా అనుభవం లేదు" అని వెల్లడించాడు. ఐపీఎల్ 17వ సీజన్‌లో ముంబయి జట్టును నడిపిస్తున్న హార్దిక్ పాండ్య ఇటు బ్యాటింగ్, అటు బౌలింగ్‌లో గొప్ప ప్రదర్శనేమీ చేయలేకపోతున్నాడు. మరోవైపు పాండ్యను వరల్డ్ కప్ జట్టులోకి తీసుకున్నప్పటికీ.. అన్ని మ్యాచుల్లోనూ ఆడిస్తారనే గ్యారంటీ లేదు.

# నువ్వు కొత్త ప్లేయర్‌వి కాదు.. వరల్డ్ కప్‌లో సత్తా చాటాలి: గంభీర్



భారత జట్టులోకి వస్తానా? లేదా? అనే సందిగ్ధంలో ఉన్న సంజూ శాంసన్‌కు ఇప్పుడు ఏకంగా వరల్డ్ కప్‌లోనే చోటు దక్కింది. రిషభ్ పంత్‌తో పాటు రెండో వికెట్ కీపర్‌గా సెలక్టర్లు ఎంపిక చేశారు. ఐపీఎల్ 17వ సీజన్‌లో రాజస్థాన్‌ను ప్లేఆఫ్స్‌నకు చేర్చడంలోనూ అతడు కీలక పాత్ర పోషించాడు. ఇప్పటి వరకు 13 మ్యాచులు ఆడిన సంజూ 504 పరుగులు సాధించాడు. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న ఆర్ఆర్ కెప్టెన్ పొట్టి కప్‌లోనూ సత్తా చాటాల్సిన అవసరం ఉందని భారత మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ సూచించాడు. కావాల్సినంత అనుభవం ఉందని.. దానిని మెగా టోర్నీలో ప్రదర్శించాలని పేర్కొన్నాడు. "ఇప్పుడు నువ్వు వరల్డ్ కప్ జట్టులోకి వచ్చావు. నీకు తుది టీమ్‌లో అవకాశం వస్తే.. భారత్‌ను గెలిపించేందుకు కీలక ఇన్నింగ్స్‌లు ఆడాలి. ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌లో కావాల్సినంత అనుభవం సాధించావు. నువ్వు కొత్త ఆటగాడివి కాదు. ఐపీఎల్‌లోనూ అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించావు. అందుకే, నీకు వరల్డ్ కప్‌లో ఆడే ఛాన్స్ వచ్చింది. తప్పకుండా అతడి సత్తా ఏంటో ప్రపంచానికి చాటి చెబుతాడని ఆశిస్తున్నా. సంజూ 2012లో కోల్‌కతా జట్టులోకి వచ్చాడు. అప్పుడు చాలా చిన్న కుర్రాడు. అతడి ఆటను చూసే అవకాశం అప్పుడు రాలేదు. అతడు ఎలాంటి ప్లేయర్ అని చెప్పేందుకు కేవలం ఐదు నిమిషాలు సరిపోతాయి. నైపుణ్యంపరంగా ఎంతో మెరుగు కావడంతోపాటు మానసికంగానూ బలంగా మారాడు. ఫిట్‌నెస్, పవర్ హిట్టింగ్, కీపింగ్, కెప్టెన్సీ.. ఇలా అన్నింట్లోనూ రాటుదేలాడు. ఎప్పుడూ తప్పుడు మార్గంలో అడుగులు వేయలేదు. ఇదే ఒరవడిని కొనసాగిస్తే పొట్టి కప్‌లోనూ అతడి బ్యాట్ నుంచి మంచి ఇన్నింగ్స్‌లు వస్తాయనే నమ్మకం ఉంది" అని గంభీర్ తెలిపాడు. ఆదివారం కోల్‌కతా - రాజస్థాన్ జట్ల మధ్య తమ చివరి లీగ్ మ్యాచ్ జరగనుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com